




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక









సంపుటి: 4 సంచిక: 63, పేజీలు - 08 సోమవారం, జులై 1, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# రవి ప్రకాష్‌పై కుట్రలు ఎందుకు..?

- ఎలాంటి దాడులు లేవు
- నిబద్ధతతో ముందుకు వెళుతున్నాం
- అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన యాజమాన్యం
- ఫేక్ ప్రచారంపై ఫిర్యాదు: టిజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ
- తీవ్రంగా ఖండించిన ఏఐడబ్ల్యూజెఎఫ్ కె.కోటేశ్వర్ రావు

(అనంచిన్ని వెంకటేశ్వరావు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, 9440000009)

సుప్రబాతం, అవుట్ లుక్ పత్రికలతో సుమారు 40 ఏళ్ళ క్రితం పాత్రికేయ ప్రస్థానం మొదలెట్టిన ఓ తెలుగు నవ యువకుడు దేశ డిజిటల్ మీడియా రంగాన్ని శాసించే స్థాయికి వెళ్ళాడు. టివి9 వ్యవస్థాపక సిఈఓ గా విశ్వరూపాన్ని చూపిన రవిప్రకాశ్ పై జరగని కుట్ర దాడులు అంటూ లేవు. మెగా రూపంలో టివి9ని కబళించిన హస్తాలే మళ్ళీ రవిప్రకాశ్ పై కొత్త కుట్రలకు 'తెర' లేపాయి. ఏం నీచపు ఆలోచనలు మీవి.

### సన్నాసుల పని..

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 'ఆర్ టివి' పేరుతో ఒక్క ఉదుటున సంచలనాలకు తెరలేపింది. ఈ ప్రగతిని ఊహించని 'సన్నాసి' నాయాళ్ళు గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో రవిప్రకాశ్ స్థాపించిన మరో డిజిటల్ మీడియా ఆర్ టీవీపై దుష్ప్రచారానికి తెగబడ్డారు. ఈ విషయాన్ని ఆర్ టివి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది.

### అసలేం జరిగింది.?

ఆర్ టివి అనే డిజిటల్ మీడియా ఛానల్ ఏర్పాటు చేసిన రవి ప్రకాష్ ఇప్పుడిప్పుడే ఆ ఛానల్ ప్రజల్లోకి బలంగా దూసుకెళుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కూటమి అధికారంలోకి రాబోతుందని సుధీర్ఘ కసరత్తుల అనంతరం చెప్పారు రవి ప్రకాష్. అప్పట్లోనే ఆయనపై ముప్పేట విమర్శలు ప్రారంభమయ్యాయి. కానీ ఆయన చెప్పినట్టే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆర్ టి.వి ఫేమ్ ఒక్కసారిగా పెరిగింది.

### ఇదో అబద్ధపు ప్రచారం..

అయితే ఉన్నట్టుండి ఆర్ టివి కార్యాలయంపై ఈడీ దాడి చేసినట్లు ఓ ఫేక్ ప్రచారానికి కొందరు తెర లేపారు. ఇదంతా ఒట్టిదేనని తేలింది. ఇదే విషయం ఆ యాజమాన్యం కూడా స్పష్టం చేసింది.
తమ సంస్థ నిజాయితీ, నిబద్ధలతో ముందుకు వెళుతుందని, కొద్ది నెలలలోనే డిజిటల్ మీడియా రంగంలో మొదటి స్థానంతో పాటు, సురక్షితమైన స్థానంలో ఉన్నట్లు వారు తెలిపారు.

### ఫేక్ ప్రచారంపై ఫిర్యాదు: టిజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ

డిజిటల్ మీడియా రంగంలో అత్యున్నత స్థానంలో ఉన్న ఆర్ టివి పై జరుగుతున్న ఫేక్ ప్రచారంపై తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ తీవ్రంగా స్పందించారు. అబద్ధపు ప్రచారం చేస్తున్న వారిపై సైబర్ క్రైం పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ తెలిపారు.

### తీవ్రంగా ఖండించిన ఏఐడబ్ల్యూజెఎఫ్ కె.కోటేశ్వర్ రావు

రవిప్రకాశ్ ఆద్వర్యంలో నిజాయితీగా నిర్వహిస్తున్న ఆర్ టివి డిజిటల్ మీడియాపై వస్తున్న ఫేక్ ప్రచారంపై ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నాకు వెనుకాడబోమని ఆయన తీవ్ర స్వరంతో చెప్పారు.

# మొక్కను నాటండి, అమ్మపై గౌరవాన్ని చాటుకోండి

## - మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరవాత తొలిసారి మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ క్రమంలోనే ఆయన కీలక ప్రకటన చేశారు. తల్లిని గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. "ఏక్ పేడ్ మా కె నామ్" పేరుతో ఓ మొక్క నాటి అమ్మపైన ప్రేమని, అభిమానాన్ని చాటుకోవాలని సూచించారు. "మా అమ్మకు గుర్తుగా నేనో మొక్కను నాటాను. దేశప్రజలంతా ఇదే విధంగా తమ తల్లులను గౌరవించుకోండి. వాళ్లపై ప్రేమాభిమానాలను ఈ విధంగా చూపించండి" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తరవాత మొట్టమొదటి సారి మన్ కీ బాత్‌లో ప్రసంగించారు మోదీ. చివరిసారి ఫిబ్రవరి 25న ఈ కార్యక్రమం జరిగింది. ఆ తరవాత ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. అప్పటి నుంచి ఈ కార్యక్రమానికి బ్రేక్ పడింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ 292 సీట్లు గెలుచుకోగా ఇండియా కూటమి 232 చోట్ల విజయం సాధించింది. ఈ సందర్భంగా మోదీ దేశ ప్రజలకు థాంక్స్ చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని స్థాయిలో భారత్‌లో అతి భారీ ఎన్నికల ప్రక్రియ జరిగిందని, అందుకు అందరూ సహకరించారని వెల్లడించారు. 65 కోట్ల మందికి పైగా ఓటు హక్కు వినియోగించుకోడం చాలా గొప్ప విషయం అని ప్రశంసించారు. అరకు కాఫీ గురించి కూడా ప్రస్తావించారు

6లో

# ఇండియన్ ఆర్మీ కొత్త బాస్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది

## - పాక్ చైనా ఆటలు కట్టించడంలో ఎక్స్‌పర్ట్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇండియన్ ఆర్మీ కొత్త చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది బాధ్యతలు చేపట్టారు. జమ్ముకశ్మీర్ రైఫిల్స్‌కి చెందిన ద్వివేది ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఆర్మీకి వైస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో చీఫ్‌గా నియమితులయ్యారు. మధ్యప్రదేశ్‌లో పుట్టి పెరిగిన ద్వివేది సైనిక్ స్కూల్‌లో చదువుకున్నారు. 1981లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరారు. 1984లో జమ్ముకశ్మీర్ రైఫిల్స్‌లోని 18 బెటాలియన్‌లో చేరారు. కశ్మీర్ లోయతో పాటు రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. ఇప్పటి వరకూ జనరల్ మనోజ్ సి పాండే ఆర్మీ చీఫ్‌గా ఉన్నారు. ఇప్పుడు ఆయన స్థానంలో ఉపేంద్ర ద్వివేది వచ్చారు. జూన్ 11వ తేదీనే ద్వివేదిని ఆర్మీ చీఫ్‌గా నియమిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. చిన్నప్పటి నుంచే ఆటల్లో చురుగ్గా ఉండే వారు ద్వివేది. ఆ తరవాత ఎన్డిఏలో చేరి తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫిజికల్ ట్రైనింగ్‌లో అవార్డులూ సాధించుకున్నారు. ఇదే ట్రైనింగ్ గోల్డ్ మెడల్ కూడా సాధించారు. ఆర్మీ చీఫ్‌గా ఆయననే ఎన్నుకోడానికి ఓ కారణముంది. అటు ఉత్తరం, పశ్చిమంతో పాటు ఇటు తూర్పులోనూ ఎడారులు, అత్యంత ఎత్తైన ప్రాంతాలు, బిల్టప్ ఏరియాలు ఇలా అన్ని ప్రతికూల వాతావరణాల్లోనూ ఆయనకు పని చేసిన అనుభవముంది.

6లో

# మమ్మల్నీ అలాగే చేయమంటారా.?

## - రేవంత్ ప్రభుత్వానికి బండి సంజయ్ వార్నింగ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గతంలో బీఆర్ఎస్ నడిచిన బాటలోనే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పయనం కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. కరీంనగర్ మహాశక్తి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన బీజేపీ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు రాష్ట్ర

6లో

# పోలవరం పూర్తికి చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం

## - రంగంలోకి అంతర్జాతీయ నిపుణుల బృందం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పోలవరం ప్రాజెక్టును సందర్శించేందుకు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ జలవనరుల బృందం ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుంది. పోలవరం ప్రాజెక్టులో కీలక సాంకేతిక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో వారు రంగంలోకి దిగారు. అమెరికా, కెనడాకు చెందిన నలుగురు ఎక్స్‌పర్ట్స్ శనివారం ఢిల్లీకి చేరుకోగా, కేంద్ర, రాష్ట్ర జలనరుల శాఖ అధికారులతో ఢిల్లీలో నిపుణులు బృందం సమావేశం అయ్యారు. అనంతరం రాత్రి రాజమండ్రికి చేరుకున్న నిపుణులు,

6లో

# రేవంత్‌పై కాంగ్రెస్‌లో అసంతృప్తి.?



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రాజుకుందా? లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడం వల్ల దీనికి కారణం అయిందా? అనే ప్రశ్నలకు అవుననే సమాధానం ఇస్తోంది ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి. రేవంత్ రెడ్డి పనితీరు పట్ల అసలైన కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉంటోన్నారని చెబుతోంది. రేవంత్ రెడ్డి పట్ల సొంత పార్టీ శాసన సభ్యుల్లో ధిక్కార స్వరం పెరిగిందని

6లో

# డీఎస్‌కు రేవంత్ రెడ్డి నివాళి

## - ఆయన ఫ్యామిలీకి అండగా కాంగ్రెస్



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆదివారం (జూన్ 30) ఉదయం నిజామాబాద్ లోని డీఎస్ నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డి ఆయన పార్థీవదేహానికి నమస్కరించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అర్వింద్ సహా ఇతర కుటుంబ సభ్యులను

6లో

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ముగ్గురు కస్టమ్స్ అధికారులపై కేసు నమోదు

## - విదేశీ కరెన్సీ అక్రమ రవాణా కేసులో అరెస్ట్ చేసిన సీబీఐ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ముగ్గురు కస్టమ్స్ అధికారులపై సీబీఐ ఆదివారం కేసు నమోదు చేసింది. విదేశీ కరెన్సీ అక్రమ రవాణాకు సహకరించినట్లు ఈ అధికారులపై ఆరోపణలు వచ్చాయి. దీంతో ముగ్గురు కస్టమ్స్ అధికారులపై సీబీఐ తాజాగా కేసు నమోదు చేసింది. వారిలో ఇద్దరు సూపరింటెండెంట్‌లు, ఒక కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. హైదరాబాద్ నిజాంపేటకు చెందిన ఎ.శ్రీనివాసులు, పాత బోయిన్‌పల్లికి

6లో

# విద్యార్థినే సన్మానించిన గురువులు

## - ప్రజాప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్‌కి ఘన సన్మానం

- సాధారణ రిపోర్టర్ స్థాయి నుంచి ఎడిటర్ గా ఎదిగిన విజయ్
- చిత్తలూరులో పులకరించిన జెడ్పీ పూర్వ విద్యార్థులు, గురువులు
- హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు




**నల్గొండ (ప్రశ్న న్యూస్)** నల్గొండ జిల్లాలో చిత్తలూరులో జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు మరోసారి ఘనంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 97-98 పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి విజయ్ కుమార్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం విజయ్ విజయ ప్రస్థానాన్ని ఆనాటి గురువులు హర్షం వ్యక్తం చేశారు. సర్కారు పాఠశాలలో చదివిన విజయ్ , జర్నలిస్టు వృత్తిలో ఉన్నత స్థాయిలోకి ఎదిగాడని ప్రశంసించారు. పాత్రికేయ రంగంలో రిపోర్టర్ గా వృత్తి ప్రారంభించిన విజయ్ కుమార్ , వివిధ దశలు దాటుకుంటూ పత్రిక ఎడిటర్ స్థాయిలో ప్రజలకు నాణ్యమైన వార్తలు అందిస్తున్నారని తెలిపారు. సమాజంలో పత్రికా విలువలు కాపాడుతూ పేదలకు సహాయ సహకారాలు అందిస్తుండటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని కీర్తించారు. తమ వద్ద చదువు నేర్చుకున్న పూర్వ విద్యార్థి వెంపటి విజయ్, సేవ భావంతో నిండిన సమాజానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మాట్లాడిన వెంపటి విజయ్ ఆ రోజుల్లో తమకు విద్యా బుద్ధులు చెప్పి తమను తీర్చిదిద్దిన చిన్నప్పటి టీచర్లకు ఆయన కృతజ్ఞత తెలిపారు. తమ ఉపాధ్యాయుల విద్యాబుద్ధులు మాత్రమే కాకుండా ఉన్నతమైన విలువలు నేర్పారని, వాటితోనే తాను ముందుకువెళు_న్నట్లు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని అపన్న హస్తం ఫౌండేషన్ ను విస్తరించి, దాని ద్వారా సేవ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని విజయ్ చెప్పారు. కార్యక్రమంలో 1991 1996 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు, హెడ్మాస్టర్ కందుల సోమయ్య, సత్తయ్య సార్, ఇతర ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# మేడ్చల్ అర్బన్ జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ గా దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, డాక్టర్ దాసి నాగరాజు బిజెపి ఎస్సీ మోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ గా నియమితులయ్యారు. డాక్టర్ దాసి నాగరాజు గతంలో సిద్దిపేట జిల్లా ఇంఛార్జ్ గా, రాష్ట్ర స్కాలర్షిప్ సెల్ కన్వీనర్గా పనిచేశారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ స్థాపించి అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మేడ్చల్ అర్బన్ జిల్లా ఎస్సీ మోర్చ ఇంచార్జ్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానని, షెడ్యూల్డ్ కులాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు కుమ్మరి శంకర్, క్రాంతి కిరణ్, మొగులయ్య తదితరులకు డాక్టర్ దాసి నాగరాజు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్







నకిరే కల్ (ప్రశ్న న్యూస్) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం ఆదివారం డాన్ టు డస్క్ సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో రీజన్ 10 లో వాసవి క్లబ్ నకిరేకల్ వాసవి క్లబ్ వనిత నకిరేకల్ వాసవి క్లబ్ కపుల్స్ నకిరేకల్ వాసవి క్లబ్ తిప్పర్తి వాసవి క్లబ్ వనిత తిప్పర్తి ఐదు క్లబ్బులలో సుమారుగా ఒక లక్ష రూపాయల సేవా కార్యక్రమాలు చేయ నైనది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరంలో ప్రోగ్రాం ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు ఐదు గొడుగులు స్కూల్ విద్యార్థులకు 15 మందికి స్కూల్ బ్యాగులు స్టేషనరీ, ట్రాఫిక్ పోలీస్ వారికి ఒక టవల్ ఐదు ఎన్ 95 మాస్కులు దీంతో పాటు బీద మహిళలకు ఐదుగురికి చీరలు పంపిణీ అలాగే మధ్యతరగతి కుటుంబానికి రెండు వెయ్యి లీటర్ల కెపాసిటీ వాటర్ ట్యాంకులు నేత్రదానం అంగీకార పత్రము వాసవి మాత దేవాలయం నకు ట్యూబ్ లైట్లు పంపిణీ కార్యక్రమం మొదలగు సేవా కార్యక్రమలు చేయడం జరిగింది. వాసవి క్లబ్ చీఫ్ గెస్ట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ గెస్ట్ ఆఫ్ హానర్ ఉప్పల వెంకటరమణ రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, డిపిసి శివకోటి ఆంజనేయులు గుప్తా వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు గుండా నరేందర్ కరుణ కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్ రాగ కవిత చార్టర్ ప్రెసిడెంట్ గుండా గోపి కళ్యాణి వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పల శివకృష్ణ కార్యదర్శి గుడిపాటి రవి కోశాధికారి వజ్రపు సంతోష్ కుమార్ వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు వాడకట్టు రాధిక కార్యదర్శి కందగట్ల భవాని కోశాధికారి శేరివిరాల శ్రీలత, సభ్యులు మీలా సత్యనారాయణ రమాదేవి చందా విజయ కృష్ణమూర్తి గుండా చంద్రశేఖర్ శ్రీకాకోళ్ళ వెంకన్న హైమావతి దాచేపల్లి శ్రీనివాసులు మరియు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడమైనది

# కేఎస్సార్‌ను కలిసిన 12వ డివిజన్ బాలాజీహిల్స్ వాసులు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ బాలాజీ హిల్స్ కాలనీ వాసులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కాలనీలో ఉన్న వివిధ రకాల సమస్యల గురించి వివరించగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలాజీహిల్స్ కాలనీవాసులు, సీనియర్ సిటిజెన్స్, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల పండుగ నిర్వహణపై కేఎస్సార్‌ను కలిసిన ఆలయ కమిటి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) త్వరలో జరుగబోయే బోనాల పండుగ ఉత్సవాల నిర్వహణ కార్యక్రమాలపై రాజీవ్ గృహకల్ప కాలనీలోని శ్రీ నల్లపోచమ్మ, శివాలయం కమిటీ సభ్యులు ఆదివారం ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు ప్రతియేడు రాజీవ్ గృహకల్ప కాలనీలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగ వేడుకలు భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషం. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా బోనాల పండుగ నిర్వహణ ఏర్పాట్లపై కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆలయ కమిటి సభ్యులు కలవగా అందుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రజలందరూ అమ్మవారికి బోనాలు మొక్కులు సమర్పించిన స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం వల్ల వారి కష్టాలు, ఇబ్బందులు తొలగిపోయి సుఖసంతోషాలు కలుగుతాయని కేఎస్సార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, వైస్-ప్రెసిడెంట్ లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ వరికుప్పల దశరథ్, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి వి రమణ, భిక్షపతి, రామోజీ, బాలకృష్ణ, సుమతి రెడ్డి, సరిత రెడ్డి, ఉష, యం. రాణి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా(రైతుబంధు) సరైన సమయంలో ఇవ్వాలి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రైతు భరోసా కార్యక్రమం ధర్పల్లి సొసైటీలో నిర్వహించారు. రైతుల సలహా సూచనల కొరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమానికి సలహాలు సూచనలు కొరకు ప్రత్యేక మహాసభ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్పల్లి పరిధిలో రైతుబంధు పథకం పై సలాహాలు సూచన ల కొరకు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు తమ తమ అభిప్రాయాలు ప్రత్యేక అధికారికి తెలియజేశారు. రైతుబంధు విషయం వ్యవసాయం చేస్తూ పంట పండించే భూమికి మాత్రమే రైతుబంధు ఇవ్వాలని ఐదు ఎకరాలు కాకుండా 20 ఎకరాల వరకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, జిల్లా జే డి ఏ, వాజిద్ హుస్సేన్, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, ధర్పల్లి ఏ ఈ ఓ లక్ష్మీ ప్రసన్న, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంతు రెడ్డి, ధర్పల్లి సొసైటీ వైస్ చైర్మన్ గున్నయ్య, బాదవత్ బాలు, ధర్పల్లి సొసైటీ డైరెక్టర్లు సాలెహ బేగం, ప్రేమలత, పోతరాజు, బాదావత్ నౌసి, విట్టల్, సిబ్బంది గంగా బాబు, రంజిత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక మహాజన సభ విజయవంతం

## - రైతుల నుండి పలు సూచనలు స్వీకరించిన పై అధికారులు



ఇందల్వాయి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో రైతు వేదిక లో నిర్వహించిన ప్రత్యేక మహాజన సభ ను పిఎసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతనలో ప్రత్యేక మహాజన సభను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా డి సి ఓ శ్రీనివాస్.ఏ డి ఏ ప్రదీప్ కుమార్లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు రైతుబంధు పైన తమ సలహాలు ప్రభుత్వానికి ఇవ్వాలని సూచించారు .ముఖ్యంగా రైతుబంధు విషయంలో వారు సూచనలు చేయాలని తెలిపారు.అనంతరం రైతులు మాట్లాడుతూ రైతుబంధు సన్న చిన్న కారు రైతులకు 10 ఎకరాల వరకే ఇవ్వాలని సూచించారు.అలాగే ఏకకాలంలోనే సంవత్సరానికి రెండు దాపలుగా 8 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని తెలిపారు. పంట సాగుకు ముందే 20,30 రోజుల ముందు రైతుబంధు చెల్లించినట్లయితే రైతులు ఎరువులు కొనుక్కోవడానికి వీలుంటుందని సూచించారు .భూస్వాములకు రైతుబంధు వర్తించకుండా చూడాలని కోరారు . బోగస్ పట్టాలు ఉన్నవారికి రైతుబంధు చెల్లించకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో అందమైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరు నవీన్ గౌడ్ ,పిఎసిఎస్ చైర్మన్ మారుతి, ఎంపీటీసీ సుధాకర్ ,సీఈవో రతన్ ,రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# ఏపీ వాలంటీర్లకు త్వరలో గుడ్‌న్యూస్

## - మంత్రి కందుల దుర్గేష్



అమరావతి : ఏపీలో సందిగ్ధావస్థలో కొట్టుమిట్టాడుతున్న వాలంటీర్లపై త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలులో ఆయన మీడియాతో ఆదివారం మాట్లాడారు. గత ప్రభుత్వానికి మించి కూటమి సర్కారు సంక్షేమం అందిస్తోందని, రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో రూ. వెయ్యి పెంచగా, కూటమి అధికారంలోకి రాగానే వెయ్యి పెంచి మూడు నెలలతో కలిపి మొత్తం రూ. 7 వేలు ఇస్తుందని పేర్కొన్నారు. జులై 1వ తేదీ నాడే 90 శాతం వరకు పింఛన్ల పంపిణీ చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. వైసీపీ ఐదేండ్ల పాలనలో ప్రభుత్వ విధానాలు అస్తవ్యస్తంగా జరగటం వల్ల అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు.

# నిన్న బిహార్‌లో.. నేడు జారండ్‌లో కూలిన వంతెన..!



గడిచిన దాదాపురెండు వారాల్లో బిహార్‌లో నాలుగు వంతెనలు నేలమయ్యాయి. కోట్లాది వ్యయంతో నిర్మించిన వంతెనలు పేకమేడల్లా కూలిపోయాయి. తాజాగా జారండ్‌లోని గిరిదిహ్ జిల్లాలో నిర్మానంలో వంతెన కుప్పకూలింది. డియోరీ సబ్‌డివిజన్‌లోని ఫతేపూర్-భెల్వాఘటి గ్రామాల రాకపోకలకు వీలుగా రూ. 5కోట్లకుపైగా వ్యవయంతో అర్గా నదిపై ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరుగలేదు. అయితే, ఈ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. నదిలో నీటి పరిమాణంతో పాటు వేగంగా ప్రయాణించడంతో శనివారం రాత్రి వంతెన కూలిపోయింది. వంతెన శిథిలాలు నదిలోనే పడిపోయాయి. ఓ పిల్లర్ పక్కకు ఒరిగిపోయింది. రూ. 5. 5కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. ఓం నః శివాయ కన్‌స్ట్రక్షన్స్ అనే ప్రైవేట్ సంస్థ నిర్మాణ పనులు చేపట్టింది. నదిలో నీరు వేగంగా రావడం వల్లే వంతెన కూలిందని ఓ వ్యక్తి తెలిపాడు. కూలిపోయిన సమయంలో భారీ శబ్దం వచ్చిందని వివరించారు. అధికారులు వంతెనను పరిశీలించారు.

# దేశ సైనిక చరిత్రలో అరుదైన ఘట్టం.. ఆర్మీ, నేవీ చీఫ్‌లుగా క్లాస్‌మేట్స్


న్యూఢిల్లీ: దేశ సైనిక చరిత్రలో తొలిసారి ఇద్దరు సహవిద్యార్థులు ఆర్మీ, నేవీ ఛీఫ్‌లయ్యారు. ఇండియన్ ఆర్మీ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది మే 1న నేవీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన అడ్మిరల్ దినేష్ త్రిపాఠి, జనరల్ ఉపేంద్ర ద్వివేది క్లాస్‌మేట్స్. వారిద్దరూ కలిసి మధ్యప్రదేశ్‌లోని సైనిక్ స్కూల్ రేవాలో చదివారు. 1970లో 5వ తరగతిలో చేరిన ఉపేంద్ర ద్వివేది, దినేష్ త్రిపాఠి 12వ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. సైనిక్ స్కూల్ రేవాలో వారి రోల్ నంబర్లు 931, 938 అని ఏఎన్ఐ వార్తా సంస్థ పేర్కొంది. కాగా, భారత సైనిక చరిత్రలో మొదటిసారి ఆర్మీ, నేవీ చీఫ్‌లు ఒకే పాఠశాలకు చెందిన వారని రక్షణ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి భరత్ భూషణ్ బాబు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని సైనిక్ స్కూల్ రేవాలో క్లాస్‌మేట్స్ అయిన జనరల్ ఉపేంద్ర ద్వివేది, అడ్మిరల్ దినేష్ త్రిపాఠి 50 ఏళ్ల తరువాత ఆర్మీ, నేవీకి నాయకత్వం వహించే స్థాయికి చేరారని పేర్కొన్నారు. ఇద్దరు అద్భుతమైన విద్యార్థులు ఈ స్థాయికి రాణించిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూల్‌కు దక్కుతుందని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రధాని మోదీ ఆదేశాలతోనే అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్..! ఆరోపించిన ఎంపీ సంజయ్ సింగ్..



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేయడంపై ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు సీబీఐ అరెస్టు చేసిందని ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని.. దర్యాప్తు సంస్థ దురుద్దేశంతోనే ఈ పని చేస్తుందని కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) తన ఆర్డర్‌లో పేర్కొందన్నారు. ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని.. డబ్బులు రికవరీ చేయలేదన్నారు. అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అన్నారు. ఈడీ ఉత్తర్వుల కాపీని తీసుకోకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా హైకోర్టును ఆశ్రయించి ఆ బెయిల్‌పై స్టే తీసుకువచ్చిందన్నారు. ఆ తర్వాత అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆదేశాలతో అరెస్టు చేసిందన్నారు. కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి బెయిల్ రావడం ఖాయమని.. ఆ సమయంలో మోదీ ప్రభుత్వం సీబీఐని వెళ్లి అరెస్టు చేయాలని చెప్పిందని.. దర్యాప్తు సంస్థలను ఎంత బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారో చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ మరొకటి ఉండదంటూ విమర్శలు గుప్పించారు. ప్రధాని ఎలాంటి దురుద్దేశంతో పని చేస్తున్నారో దేశం మొత్తం చూస్తోందని.. మీ ఈడీ, సీబీఐ చర్యలకు వ్యతిరేకంగా రేపు భారత కూటమికి చెందిన అన్ని పార్టీలు పార్లమెంట్ హౌస్‌లో నిరసన తెలుపుతాయన్నారు. ఈడీ, సీబీఐ దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు.

# పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అమెరికా, కెనడా జలవనరుల నిపుణులు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను అమెరికా, కెనడాకు చెందిన అంతర్జాతీయ జలవనరుల నిపుణులు పరిశీలించారు. నలుగురు సభ్యులు గల నిపుణులు ఆదివారం నుంచి జులై 3 వరకు ప్రాజెక్టుకు చెందిన ప్రతి విభాగాన్ని పరిశీలించనున్నారు. అమెరికా ను చెందిన డేవిడ్ పి పాల్ , గెయిన్ ఫ్రాంకో డి సిక్కో, కెనడా నుంచి రిచర్డ్ డానెల్లీ, సీన్ హించ్ బెర్గర్ ఆదవారం ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా డయాఫ్రం వాల్ , రెండ్ కాఫర్ డ్యాంలు, గైడ్ బండ్‌లను వారు పరిశీలించారు.
గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎగువ, దిగువ కాపర్‌డ్యాంలు , డయాఫ్ వాల్ పనులను ప్రారంభించింది. 2019లో వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత అవి వరదలకు కొట్టుకుపోయాయి. ఈపనుల పునరుద్ధరణలో జాప్యం జరగడంతో ప్రాజెక్టు పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి టీడీపీ పోలవరంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టును సందర్శించడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టడానికి అమెరికా, కెనడాకు చెందిన సంస్థలతో మాట్లాడి జలవనరుల నిపుణులను రప్పించారు. వారు ఇచ్చే నివేదికల ఆధారంగా పోలవరం ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నది. నిపుణులు నాలుగు రోజుల పాటు ప్రాజెక్టు డిజైన్లను సమగ్రంగా అధ్యయనంతో పాటు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో, నిర్మాణ సంస్థలతో కలిసి రివ్యూ చేయనున్నారు.

## ఫోర్బ్స్ జాబితాలో మౌంటెనీర్
# మాలవత్ పూర్ణ

తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల గ్రామం. చిన్న గిరిజన వ్యవసాయ కూలి కుటుంబం. పసికూన వయస్సు 13 ఏళ్ళు. పేరు మాలవత్ పూర్ణ. సాధించిన ప్రపంచ రికార్డు ఊహకందనిది. ప్రపంచంలోనే అతి చిన్న వయసులో మౌంట్ ఎవరెస్ట్ ఎక్కిన బాలికగా ప్రపంచ రికార్డు. ప్రపంచంలోని ఏడు ఖండాల్లోని ఏడు అతి ఎత్తైన పర్వతాలను అధిరోహించాలనే స్వప్నం సాకారం కావడానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. ఇప్పటికే ఆరు ఖండాల్లోని ఆరు ఎత్తైన పర్వతాలను అధిరోహించి భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసింది మన చిచ్చర పిడుగు. పూర్ణ అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ప్రపంచ ప్రఖ్యాత 'ఫోర్బ్స్ జాబితా'లో చోటు దక్కించుకుంది మన తెలంగాణ ముద్దు బిడ్డ. "స్వయంకృషితో ఎదిగిన భారత మహిళలు-2020" ( సెల్ఫ్ మేడ్ ఇండియన్ వూమన్-2020) ఫోర్బ్స్ జాబితాలో మన పూర్ణకు సుస్థిర స్థానం దక్కడం మనందరికి గర్వకారణం. ఆడ పిల్లంతే ఆడది (అత్తారింటి) అని కాకుండా, తన స్వయంకృషితో ఎవరూ ఊహించని పర్వతారోహణ రంగంలో 13 ఏళ్ళ నుండే శిక్షణ తీసుకుంది. మాలవత్ పూర్ణ 13 ఏళ్ళ 11 నెలల వయస్సులో 25 మే 2014న మౌంట్ ఎవరెస్టును అధిరోహించి ప్రపంచ రికార్డు సాధించింది. మాలవత్ పూర్ణ రెట్టించిన ఉత్సాహంతో 2016లో ఆఫ్రికా "మౌంట్ కిలిమంజారో" పర్వతం, 2017లో యూరప్‌లోని "మౌంట్ ఎల్బ్రుస్" పర్వతం, 2019లో దక్షిణ అమెరికాలోని "మౌంట్ అకొంకాగ్వా" పర్వతం, 1019లో ఓసియానియా ప్రాంత "మౌంట్ కార్ట్స్ నెజ్" పర్వతం మరియు 26 డిసెంబర్ 2019న అంటార్కిటికాలోని "మౌంట్ విన్సన్ మసిఫ్" పర్వతాన్ని (ఎత్తు 4,987 మీటర్లు) అధిరోహించి జాతీయ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేసింది. 18 ఏళ్ళ వయస్సులోనే ఆరు ఖండాల్లో ఆరు ఎత్తైన పర్వతాలు అధిరోహించిన ప్రథమ మహిళగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఏడు ఖండాలలోని ఏడు అతి ఎత్తైన పర్వతాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఉత్తర అమెరికాలోని (అలస్కా ప్రాంత) ఎత్తైన ఏడవ "మౌంట్ దీనలి"పర్వతాన్ని అధిరోహించాలనే ప్రయత్నంలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్? జిల్లా సిరికొండ మండలం పాకాల (తాడ్వాయి) గ్రామంలో 10 జూన్ 2000 రోజున పేద గిరిజన వ్యవసాయ కూలి కుటుంబంలో జన్మించిన మాలవత్ పూర్ణ చిన్నతనం నుండే అడవిలోని గుట్టలు, కొండలను ఆడుతూ పాడుతూ ఎక్కేది. తెలంగాణ సాంఘీక సంక్షేమ ఆవాస విద్యా సంస్థలో చదువుకుంది. పూర్ణ ప్రతిభను గుర్తించిన సంస్థ కార్యదర్శి ఐపియస్ అధికారి డా: ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహంతో 'ఆపరేషన్ ఎవరెస్టు'కు ఎంపికై పర్వతారోహణలో కోచ్ శేఖర్ బాబు నేతృత్వంలో శిక్షణ పొందింది. శిక్షణలో భాగంగా లడక్ మరియు డార్జిలింగ్ ప్రాంత పర్వతాలను అధిరోహించింది. ప్రస్తుతం అమెరికాలోని మిన్నసోట స్టేట్ యునివర్సిటీలో అండర్‌గ్రాడ్యుయేషన్ ఉన్నత విద్య చేస్తున్నది. ఇప్పటి నుండి పూర్ణ పర్వతారోహణలో వేసే ప్రతి అడుగు ప్రపంచ రికార్డు కానుంది. ప్రపంచ పర్వతారోహణ చరిత్రలో తెలంగాణ తెలుగు పూర్ణ పేరు సువర్ణాక్షరాలలో లిఖించబడింది. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు సాంఘీక సంక్షేమ రెసిడెన్సియల్ విద్య సంస్థల కార్యదర్శి డా: ఆర్ యస్ ప్రవీణ్ కుమార్‌ల నిరంతర ప్రేరణ మరియు ఆర్థిక సహాయంతో ప్రపంచంలోనే ఉత్తమ పర్వతారోహితురాలుగా మాలవత్ పూర్ణ తెలంగాణకు ఎనలేని కీర్తిని ఆర్జించి పెట్టింది. మాలవత్ పూర్ణ ప్రేరణాత్మక జీవిత విశేషాలను కేంద్రంగా చేసుకొని అపర్ణ తోట రచించిన జీవిత చరిత్ర "పూర్ణ" పుస్తకం మార్కెట్‌లోకి వచ్చింది. బాలివుడ్ నటుడు దర్శకుడు రాహుల్ బోస్ 2017లో మాలవత్ పూర్ణ బయోపిక్"పూర్ణ - కరేజ్ హాజ్ నో లిమిట్" సినిమాను తీశారు. నిర్దిష్ట లక్ష్యసాధన దిశగా అడుగులు వేయడం ప్రారంభిస్తే భయం పారిపోయి గమ్యం దగ్గరవుతుందని నమ్మే మన మట్టిలో మాణిక్యం మాలవత్ పూర్ణ జీవితం నేటి యువతకు సదా ఆదర్శం కావాలి. పేదరికం ఎదగడానికి అవరోధం కాదని, దృఢ చిత్తంతో ఏదైనా సాధించవచ్చని రుజువు చేసింది మన ప్రపంచ రికార్డు నెలకొల్పిన పూర్ణ. ఉన్నత విద్యను పూర్తి చేసిన తరువాత సివిల్ సర్వీసు పరీక్షలో నెగ్గి ఐపియస్ అధికారిణిగా సేవలను అందించాలనే మాలవత్ పూర్ణ లక్ష్యం నెరవేరాలని ఆకాంక్షిద్దాం, నిండు మనసుతో దీవిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**జాతీయ ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ పిజీ కళాశాల**

# ఆధ్యాత్మిక జీవనానికి పునాది



ఆరోగ్యం, సహజత్వం, సరళత్వం, కృతజ్ఞత, వినయం, ప్రేమ, వీరం, జ్ఞానం, సమర్థత, స్వతంత్రత, శాంతం, ఆనందం.. కలిసి పండించే శుభజీవన సంపదే శివం. దానిని పండించేదే విద్య. ఐహిక వికాసానికి, ఆధ్యాత్మిక పరిణతికి మార్గం వేసే మూలచైతన్య శక్తికూడా విద్యనే. సహజాతాల వికృత విజృంభణలను నియంత్రిస్తూ, సత్యశోధన వైపు వాటిని నిశిత పరుస్తూ, సమష్టి సమాజ సంక్షేమంపై ప్రసరింపజేసే సాంస్కృతిక మహోపకరణంగా విద్యను పేర్కొనాలి. అభ్యసన శీలం మనిషి నైజం. అది అతని మౌలికావసరం కూడా. జీవితం ఎప్పటికీ భద్రతతో వర్ధిల్లాలంటే మనిషి నిత్యవిద్యార్థిగా మసలుకోవలసి ఉంటుంది. విపరీతమైన వేగంతో, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో, విజ్ఞాన ఫలాలనూ, ప్రభుత్వాలనూ, శాసనాలనూ నియంత్రిస్తున్న ప్రపంచస్థాయి వ్యాపార ప్రాబల్యంతో మారిన వర్తమానంలో మనిషి తనను తాను నిత్యవిద్యార్థిగా సంసిద్ధుణ్ణి చేసుకోవడం అనివార్యం. ఒకప్పుడు సమాజ వ్యవస్థలో భాగమైన విద్య ఆధునిక కాలంలో ప్రభుత్వ వ్యవస్థలో భాగమైంది. ఫలితంగా విద్య అంశాలూ, ఆశయాలు, బోధనాక్రమం, ప్రయోజనాలూ అన్నిటినీ ప్రభుత్వాలే నిర్ణయిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో విద్య 'మౌలిక లౌకికవిద్య'గా రూపొందింది. ఫలితంగా 'ఆధ్యాత్మిక విద్య' ఆనుషంగికాంశంగా లేదా నిస్సంబంధ విషయంగా మారింది. ఆధ్యాత్మికత (శుభజీవన శివసంపద)ను మతానికి ముడి పెట్టడం వల్ల ఏర్పడిన అజ్ఞాన దుస్థితి ఇది. విద్య ఎవరి సారథ్యంలో సాగినా సంక్షేమం, అభ్యుదయం, భద్ర భవిష్యత్తు అన్నవి ముఖ్యం. ఇవన్నీ ప్రజల ప్రవర్తనలో సమాజం పట్ల, ప్రకృతి పట్ల ప్రకటితమయ్యే కృతజ్ఞత, వినయం, ఆదరణలపైనే ఆధారపడి ఉంటాయన్నది ప్రబల సత్యం. ఆయా స్థాయిలకు తగినట్లు విద్యాబోధన జరగాలె. విద్యా ప్రణాళికలలో భాగంగా వివిధ కార్యక్రమాలద్వారా విద్యార్థుల హృదయాల్లో అందుకు తగిన బీజాలు పడేటట్లు చూడాలె. ఇది 'మతాతీతమైన సర్వజన సుఖకర సత్యం' అన్న అవగాహన విద్యార్థి దశలోనే స్పష్టంగా కలగాలి. అప్పుడే, అసలైన ఆధ్యాత్మిక జీవనానికి చక్కని పునాది పడుతుంది. మారుతున్న పరిస్థితుల్లో ఉద్యోగ జీవితంలో కూడా బలంగా నిలబడటానికి, ఉన్నతిని సాధించడానికి సంబంధిత విషయ పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను కాలానుగుణంగా నవీకరించుకోవలసిన అవసరం ఉంటుంది. వాటితోపాటు పెరిగే బాధ్యతలను, సవాళ్లను నిర్మాణాత్మకంగా ఎదుర్కొని, ఆరోగ్యకరంగా పరిష్కరించడానికి అందుకు తగినంతగా ఆధ్యాత్మిక బలాన్నికూడా పెంపొందించుకోవాలి. నవీన విద్యలో ఆధునిక శాస్త్రవిజ్ఞానంతో ప్రాచీన యోగ, వైద్య, గణిత, న్యాయ, నిర్మాణ, తత్త్వ, భాషాది శాస్త్రాలను తగిన ప్రయోగానుభవం ఆధారంగా అనుసంధానించగలగాలి. దీనివల్ల విద్యలో 'శుష్కలాభ దృష్టి' పోతుంది. ఆత్మీయతతో కూడిన బాధ్యతాయుత దృష్టి పరిఢవిల్లుతుంది. అప్పుడు సహజంగానే సమాజంలో తగిన ఆధ్యాత్మిక పరిణతి కలిగి, అంధ మత విశ్వాసం, విరోధం తొలగి దైవీయ మానవ మూల్యాలు బలపడుతై. ఇవి సమగ్ర శాంతిమయ పురోగతికి దారివేస్తాయి. అజ్ఞానం, పిడివాదాలకు తావులేని సత్యనిష్ఠతో బహుముఖీనమైన శాస్త్రవిజ్ఞానాన్ని సాంకేతికాభివృద్ధికే కాక తత్త్వసంస్కరణలకు, వ్యాప్తికి కూడా వాడుకోవలసిన అవసరం చాలా ఉంది. స్వచ్ఛ హృదయ విస్తృతిని పెంచే ఆధ్యాత్మిక మాధుర్యంతో శాస్త్రవిజ్ఞాన ఫలాల ఉత్పత్తినీ, వినియోగాన్నీ స్వచ్ఛందంగా నియంత్రించవలసి ఉంటుంది. అప్పుడు వివిధ సంకుచిత శృంఖలాలను విదిలించుకున్న, ఆత్మీయమైన వికాస సమాజం విశ్వగురువుగా విలసిల్లుతుంది. ఈ విధంగా మానవాళి చింతనలో శాస్త్రీయతను, చిత్తంలో ఆధ్యాత్మికతను సంపుష్ఠం చేసే నవ్య విద్యయే అఖండ జగద్రక్ష.

# పహిల్వాన్ గర్వభంగం



పూర్వం ఒక ఊరిలో పెద్ద పహిల్వాను ఉండేవాడు. గొప్ప బలశాలి. ఎంతటి మల్లయోధుడినైనా క్షణాల్లో మట్టికరిపించగల కండబలం, నైపుణ్యం అతని సొంతం. కొన్నాళ్ళపాటు అతను కుస్తీ ప్రపంచానికి రారాజుగా వెలిగిపొయ్యాడు. తనతో పోటీకి దిగిన ప్రతి ఒక్కరినీ ఓడించి విజేతగా నిలిచేవాడు. అతని పేరు వింటేనే పెద్దపెద్ద యోధులు వణికిపొయ్యేవారు. దూరతీరాల వరకూ అతని ఖ్యాతి మారుమోగి పోయింది. దీంతో అతడికి ఎక్కడలేని గర్వం తలకెక్కింది. ఎవరినీ ఖాతరు చేసేవాడుకాదు. ఒకసారి అతడు అహంకారపు అంచులు తాకుతూ, ప్రపంచంలోని బలవంతులనందరినీ ఓడించిన తనకు ఎదురే లేదన్న అహంకారంతో దైవం పట్లకూడా తలబిరుసు తనం ప్రదర్శించాడు. 'నన్ను ఎదిరించేవాడు, నాతో తలపడి గెలిచి నిలిచే వాడు ప్రపంచంలో ఎవడూ లేడు. నాతో తలపడడానికి ఇక నీ దూతలను పంపు నేను వారిని కూడా ఓడించి భూమ్యాకాశాల విజేతగా నిలుస్తాను.' అంటూ పొగరుగా వికటాట్టహాసం చేశాడు. అలా కొన్ని రోజులు గడిచాయి. సర్వశక్తిమంతుడైన దైవం అతని పొగరును, అహంకారాన్ని అణచాలని అనుకున్నాడు. తను ప్రసాదించిన శక్తిసామర్థ్యాలను చూసుకొని అతడు ఆ విధంగా విర్రవీగడం దైవానికి నచ్చలేదు. దాంతో దైవం అతని శక్తిని క్షీణింపజేశాడు. అతణ్ణి నిస్సహాయుడుగా మార్చాడు. ఒకరోజు అతడు ఓ ఎత్తైన కొండ ఎక్కి తన కళలన్నీ ప్రదర్శిస్తూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించడం ప్రారంభించాడు. తనను ఢీ కొట్టగల శక్తి ఈ భూమండలం పైనే కాదు, గగన తలంపై కూడా లేదని విర్రవీగాడు. అలా కొద్ది సేపటి తరువాత అదే బండరాతిపై ఠీవిగా కూర్చున్నాడు. అంతలో అతనికేదో మైకం ఆవరించినట్లు అనిపించిది. తలాపున ఇటుకలాంటి ఓరాతి ముక్కను పెట్టుకొని అలానే ఓపక్కకు ఒరిగి పొయ్యాడు. అంతలో ఒక ఎలుక ఎటునుండి వచ్చిందో, అతని కాలి వేలును పట్టుకొని కొరక సాగింది. అతను దాన్ని విదిలించుకోడానికి ప్రయత్నించాడు. కాని కాలు కుడా కదిలే పరిస్థితిలో లేదు. శరీరమంతా నిస్సత్తువ ఆవరించింది. కొద్దిసేపటి క్రితం వరకూ కొండల్ని సైతం పిండి చేయగల శక్తిసామర్థ్యాలు ప్రదర్శించి సత్తా చాటిన పర్వతమంత బలశాలి పహిల్వాన్ నిస్సహాయ స్థితిలో పడి ఉన్నాడు. కొద్ది దూరంలో నిలబడి ఇదంతా గమనిస్తున్న కొందరు ఆ పహిల్వానుతో, 'చూశావా.. అల్లాహ్ తన సైన్యంలో అత్యంత అల్పమైన ఒక సైనికుడిని నీ దగ్గరికి పంపాడు. ఎందుకంటే ఆయన నీకు నీ స్థాయినీ, నీ అసలు బలాన్ని చూపించ దలచాడు. అహంకారం నుండి నిన్ను మేల్కొలిపి, కళ్ళు తెరిపించాలనుకున్నాడు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. కళ్ళు తెరువు. అందరికంటే బలవంతుడు, భూమ్యాకాశాల సృష్టికర్త అహంకారాన్ని ఎంతమాత్రం సహించడు. ఆయన ముందు సాగిలపడు.. ఆయన సన్నిధిలో పశ్చాత్తాప పడు, క్షమాపణ కోరుకో.. ఇప్పటికైనా తప్పు తెలుసుకొని అహంకారం వీడితే సర్వశక్తివంతుడు, దయామయుడు అయిన అల్లాహ్ నిన్ను క్షమిస్తాడు. ఆయన అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు'. అని హితవు పలికారు.

## అధిక శక్తి నిచ్చే ఆహారం
# గురించి తెలుసా?



హైదరాబాద్ : మాములుగా ఉన్నప్పుడు కన్నా, వ్యాయామాలు చేసినప్పుడు, జిమ్ కు వెళ్ళినప్పుడు ఎక్కువ ఆహారం తీసుకోవాల్సి వస్తుంది. అతువంటి సమయంలో ఎక్కువ ఆహారం తినటం కన్నా అధిక శక్తిని ఇచ్చే ఆహారం తీసుకోవటం మేలు. అవేంటంటే..! బాదంలు :వ్యాయామం సందర్భంగా కండరాలు బలహీనం కాకుండా వీటిలో ఉండే ప్రోటీన్స్ కాపాడతాయి. అలాగే కండరాలకు కావాల్సినంత శక్తిని ఇస్తాయి.బ్రౌన్ రైస్: వీటిలోని కార్బో హైడ్రేట్స్,ఫైబర్ ఎక్కువసేపు శక్తిని అందిస్తాయి. పాలిష్డ్ బియ్యం కన్నా బ్రౌన్ రైస్ తీసుకోవటం మంచిది.బీట్ రూట్ జ్యూస్: ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. చాలా మంది క్రీడాకారులు ఈ జ్యూస్ ను నిత్యం తీసుకుంటారు. రోజుకి ఒక గ్లాస్ బీట్ రూట్ జ్యూస్ తాగితే పలు రుగ్మతలు దరిచేరవని నిపుణులు చెప్పుతున్నారు.నువ్వులు: వీటిలో మాగ్నిషియం,కాపర్,కాల్షియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి అధిక శక్తిని ఇస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించే శక్తి ఉంది. వీటిని ఆహారం ద్వారా తీసుకుంటే ఎముకలు,కీళ్లు శక్తివంతముగా తయారవుతాయి.పీనట్ బట్టర్: పీనట్ బట్టర్ తీసుకోవటం వలన ఆరోగ్యం చెడిపోతుందని చాలా మంది నమ్మకం. కానీ ఇది వాస్తవం కాదని నిపుణులు చెప్పుతున్నారు. దీన్ని తీసుకోవటం వలన ఎక్కువ సేపు శక్తిని కలిగి ఉండవచ్చు. ఉదయం సమయంలో ఓట్మీల్ తో కలిపి దీనిని తీసుకోవటం వలన రోజంతా ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉంటుంది.

# బట్టతల ఉన్నవాళ్లు మందులు వాడితే ఇక అంతే!

అత్యాశకు పోతే ఉన్నది కూడా ఊడి చేతిలోకి వస్తుంది. బట్టతల వచ్చిందని ట్రీట్‌మెంట్ తీసుకుంటే అనుకోని ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా మహిళలకు బట్టతల సమస్య అంతగా బాధపెట్టదు. ఈ సమస్య పురుషుల్లోనే ఎక్కువగా ఉంటుంది. ఒత్తైన జుట్టు కోసం పురుషులు వాడే మందులు వారి లైంగిక జీవితాన్ని నాశనం చేస్తున్నాయట. ఈ విషయం ఓ అధ్యయనంలో బయట పడింది. దీని గురించి తమ వద్దకు వచ్చే పేషెంట్లకు డాక్టర్లు చెబుతున్నప్పటికీ ట్రీట్‌మెంట్ ప్రారంభించండి అంటున్నారు. వీరు వాడే మందులలో ఫినాస్టెరాయిడ్, డూటా స్టెరాయిడ్‌లు ఉంటాయని చెబుతున్నారు. వీటి కారణంగానే లైంగిక సామర్థ్యం తగ్గిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీని ప్రభావం కొందరిలో తాత్కాలికంగా కనిపిస్తుంది. మరికొందరిలో ప్రభావం ఎక్కువగా ఉంటుంది.



# అన్నం తక్కువ తిందాం..!



హైదరాబాద్: తిండి కలిగితే కండ కలదోయ్... కండకలవాడేను మనిషోయ్.. అన్నాడు కవి గురజాడ. అలాగని ఏది పడితే అది తింటే అనారోగ్యానికి దారితీసే అవకాశాలే ఎక్కువ. ప్రస్తుతం దేశంలో మెజార్టీ జనాలు ప్రొటీన్లు, విటమిన్లు ఉండే ఆహారాన్ని తక్కువ మోతాదులో తీసుకుంటూ.. కొవ్వులు, గ్లూకోజ్‌లు అధికంగా ఉండే పదార్థాలను ఎక్కువగా లాగించేస్తున్నారు. దీంతో శరీర సౌష్టవం దెబ్బతినడంతో పాటు అనారోగ్యానికి దారితీస్తోంది. దేశంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలను వేరుగా విభజించి ప్రజల ఆహారపు అలవాట్లపై నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) సంయుక్తంగా పరిశీలన చేశాయి. అనవసరమైన, శరీరానికి భారమయ్యే ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటున్నట్లు గుర్తించాయి. ఈ క్రమంలో ఏయే పదార్థాలను ఎంత మోతాదులో తింటే మేలు అన్న దానిపై ఎన్ఐఎన్, ఐసీఎంఆర్ పలు సూచనలు చేశాయి. అలాగే వీటన్నింటినీ వివరిస్తూ 'వాట్ ఇండియా ఈట్స్' నివేదికను విడుదల చేశాయి.

**పరిశీలన సాగిందిలా...** దేశాన్ని ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, సెంట్రల్, నార్త్ ఈస్ట్‌గా విభజించి అక్కడి ప్రజల ఆహారపు అలవాట్లు, తీసుకుంటున్న విధానాన్ని 24 గంటల(ఒక రోజు)ను ఒక యూనిట్ గా పరిగణించి పరిశీలన చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు భిన్న ఆహారపు అలవాట్లున్నా... తీసుకునే విధానం మాత్రం సరిగా లేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో గోధుమ రొట్టెలను, దక్షిణాది రాష్ట్రాల్లో అన్నం, జొన్న రొట్టెలు అధికంగాᴦ తింటున్నారు. దీంతో ప్రొటీన్ల కంటే గ్లూకోజు అధికంగా పోగవుతూ.. క్రమంగా కొవ్వుల రూపంలోకి మారి అనారోగ్యానికి కారణమవుతోంది. దేశవ్యాప్తంగా తృణ, చిరుధాన్యాల వినియోగం అధికంగా ఉంది. పప్పులను తక్కువగా, మాంసాహారాన్ని మోతాదులోనే భుజిస్తున్నారు. పాల ఉత్పత్తులతో పాటు కాయగూరలు, పండ్లు, గింజలను తక్కువగా తీసుకుంటున్నారు. దుంపలను ఎక్కువగా తీసుకుంటుండగా... పట్టణ ప్రాంతాల్లో కొవ్వు పదార్థాల వినియోగం అధికంగా ఉంది.

**'మై ప్లేట్ ఫర్ ది డే' మెనూ ప్రకారం :** ఒక వ్యక్తికి రోజుకు సగటున 2 వేల కిలో కెలోరీల ఆహారం సరిపోతుంది. దీన్ని సరైన మోతాదులో తీసుకోవడం, వ్యాయామంతో శరీర సౌష్టవం, చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని ఎన్ ఐఎన్ సూచిస్తోంది. రోజువారీగా ఏయే పదార్థాలు ఎంత శాతం తీసుకోవాలన్న దానిపై ఒక మెనూను రూపొందించి 'మై ప్లేట్ ఫర్ ది డే' పేరు పెట్టింది. ఇందులో 40% ఆహారంగా బియ్యం లేదా గోధుమలు, మొక్కజొన్నతో పాటు తృణ ధాన్యాలైన జొన్నలు, రాగులు, అరకలు, సజ్జలతో వండిన పదార్థాలు కూడా తీసుకోవాలి. 11% పప్పులు, 6% మాంసాహారం, 10% పాలు లేదా పెరుగు, 5% కాయగూరలు, 3% పండ్లు, 8% బాదం, ఖాజు, పల్లీ తదితర నట్స్ తినాలి. కొవ్వు లేదా నూనె పదార్థాలను 12% తీసుకోవాలి. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా సగటు మనిషి ప్రామాణిక బరువును ఐదు కిలోలు పెంచగా, మనిషికి కావాల్సిన కేలరీలను వారి శ్రమ ఆధారంగా పోలుస్తూ మార్పులు చేశారు పప్పుదినుసులతో చేసిన ఆహారానికి బదులుగా గుడ్లు, మాంసం, చేపలను అదే మోతాదులో తీసుకోవచ్చు. పండ్లను జూస్‌ల రూపంలో కాకుండా నేరుగా తినేలా తీసుకోవాలి. కొవ్వులు, నూనె పదార్థాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. నిత్యం ఒకే రకమైన నూనె పదార్థాలు కాకుండా వేరువేరుగా తీసుకోవాలి. ఊబకాయం ఉన్నవారు, లేదా బరువు తగ్గాలనుకున్న వారు బియ్యం, గోధుమ తదితర ధాన్యాలతో చేసిన పదార్థాలను తగ్గించాలి.

# రాబోతోంది..
## చౌకగా స్మార్ట్ టీవీల యుగం..!

**ఇంటర్నెట్‌డెస్క్:** ఇప్పటి వరకు స్మార్ట్ ఫోన్ల మార్కెట్‌ను గుప్పిట పెట్టుకొనేందుకు హెూరాహెూరీగా పోరాడిన కంపెనీలు ఇక తమ యుద్ధక్షేత్రాన్ని నెమ్మదిగా టీవీమార్కెట్లకు కూడా విస్తరిస్తున్నాయి. చైనాకు చెందిన షామీ, రెడ్‌మీ, వన్‌ప్లస్, భారత్‌కు చెందిన మైక్రోమాక్స్ సంస్థలు చాలా వేగంగా స్మార్ట్ టీవీల మార్కెట్లోకి చొచ్చుకు వస్తున్నాయి. ఇప్పటికే ఈ మార్కెట్‌లో సోనీ, ఎల్‌జీ, శామ్‌సంగ్, పానాసోనిక్ వంటి సంస్థలు ఉన్నాయి. భారత్‌లో ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న టీవీలు ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారాయి.

**చౌకా డేటాతో..** ముఖ్యంగా చౌకాగా డేటా టారీఫ్‌లు ఉండటం ఈ మార్కెట్‌కు కలిసివచ్చే అంశంగా మారింది. దీనికి తోడు నెట్‌ఫ్లిక్స్, హాట్‌స్టార్, జీ5, అమెజాన్ ప్రైమ్‌లు మంచి దూకుడులో ఉండటంతో వీటి డిమాండ్ మరింత పెరిగింది. గూగుల్ లెక్కల ప్రకారం ఆన్‌లైన్‌లో వీడియోలు చూసేవారి సంఖ్య 2020నాటికి భారత్‌లో 50కోట్లను దాటేస్తుంది. రోజుకు కొత్తగా 40లక్షల మంది ఇంటర్నెట్‌లో వీడియోలను చూడటం మొదలుపెడుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. సెప్టెంబర్‌లో జియో ఫైబర్ మార్కెట్లో అందుబాటులోకి వస్తే వీటి సంఖ్య మరీ వేగంగా పెరిగే అవకాశం ఉంది. స్మార్ట్‌టీవీల్లో ప్రీఇన్‌స్టాల్ చేసిన ఓటీటీ యాప్స్ అందుబాటులో ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా మారింది.

**టీవీలపై కంపెనీల దృష్టి..** ఇప్పటికే షామీ టీవీలు మార్కెట్లో అందుబాటులోకి వచ్చేశాయి. దీనికి తోడు తన సబ్‌బ్రాండ్ రెడ్‌మీ నుంచి కూడా టీవీలను మార్కెట్లోకి విడుదల చేయనుంది. ఇప్పటికే ఈ సంస్థలు చౌకధరలతో స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో భారీ వాటాను కొల్లగొట్టాయి. ఇప్పుడు ఇదే వ్యూహాన్ని స్మార్ట్‌టీవీల మార్కెట్లో కూడా అమలు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న ఎంఐ టీవీలు చౌకధరలకే లభిస్తున్నాయి. వన్‌ప్లస్ ఫోన్లు ప్రీమియం ఫోన్లుగా మార్కెట్లో పేరుతెచ్చుకొన్నాయి. నాణ్యత పరంగా వీటిని వినియోగదారులు బాగా ఇష్టపడతారు. ఇప్పటికే వన్‌ప్లస్ 6, 6టీ మోడల్స్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. సెప్టెంబర్‌లో స్మార్ట్‌టీవీలను కూడా విడుదల చేస్తామని ఈ కంపెనీ ప్రకటించింది. "మేము గత ఆరేళ్లలో స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో మాదైన ముద్ర వేశాము. వన్‌ప్లస్ టీవీ కూడా మాకు చాలా ముఖ్యమైంది. దీనిని భారతీయుల లివింగ్ రూముల్లో చూసేందుకు ఇక ఏమాత్రం వేచి చూడలేము" అని వన్‌ప్లస్ వ్యవస్థాపకుడు పెటె లౌ తెలిపారు. భారత్‌తో పాటు చైనా, ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్లలో కూడా దీనిని విడుదల చేయనుంది.

**తక్కువ ధరలకే..** ఈ కంపెనీలు స్మార్ట్ టీవీల మార్కెట్లోకి అడుగు పెడితే ధరలు తగ్గడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే గత ఏడాది ఈ మార్కెట్లోకి వచ్చిన షామీ ఎంఐ ఎల్ఈడీ స్మార్ట్ టీవీ4ను రూ.39,999కే అందుబాటులోకి తెచ్చింది. 32 అంగుళాల టీవీని కేవలం రూ.12,999కు తీసుకొచ్చింది. దాదాపు 20లక్షల టీవీలను ఈ సంస్థ విక్రయించింది. భారతీయ బ్రాండ్ మైక్రోమాక్స్ కూడా ఈ మర్కెట్లోకి దూసుకెళుతోంది. 2016-17లోనే స్మార్ట్‌టీవీల మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఆండ్రాయిడ్ ఆధారిత స్మార్ట్‌టీవీని రూ.13,999కే అందుబాటులోకి తెచ్చింది.

## పది నిమిషాల్లోనే నోరూరించే

# చాకో చిప్ కుకీస్




నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు – చాకో చిప్స్ 100 గ్రా – వెన్న 1/2 కప్పు – పొడి చేసిన చక్కెర 1 కప్పు – మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..** ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో-చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్-స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో-చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.

# వ్యాధి నిరోధక శక్తిని పెంచుకుందాం



కరోనా భయం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఒక్క తుమ్ము వినిపిస్తే చాలు. ఆ తుమ్మును తుమ్మిన వాళ్లు భయం భయంగా చుట్టూ చూస్తున్నారు. 'ఇది కరోనా తుమ్ము కాదు' అని చెప్పాలని ఉన్నా ఆ మాట గొంతులోనే మింగేయాల్సి వస్తోంది. తమను నేరస్థులుగా చూస్తున్న పొరుగువారి చూపులు ఆ తుమ్ము తుమ్మిన వారిని రోజులపాటు వెంటాడుతూనే ఉంటున్నాయి. తుమ్మును విన్నవాళ్లు, పదడుగులు కాదు ఇరవై అడుగుల దూరాన ఉన్నా సరే... పక్కన అణుబాంబు పేలినట్లు భయకంపితులవుతున్నారు. ఆ క్షణంలోనే ఒక అదృశ్య శక్తి ఏదో వచ్చి, ఇతరులెవ్వరికీ కనిపించని రక్షణ వలయాన్ని తమ చుట్టూ ఏర్పాటు చేస్తే బావుణ్నని దేవుళ్లకు దణ్ణాలు పెట్టుకుంటున్నారు. భయం మనిషిని భయకంపితులను చేయడానికి కాదు, జాగ్రత్తలు పాటించడం కోసమే భయం ఉండాలి. దేహంలో వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోగలిగితే... అదే మనకు మనంగా ఏర్పరుచుకునే ఒక రక్షణ వలయం. గ్రీన్ టీ, బ్లాక్ టీలు దేహంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి దోహదం చేస్తాయి. వీటిలో ఉండే పాలీఫెనోల్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్‌లు దేహంలోని ఫ్రీ రాడికల్స్(ఈ ఫ్రీరాడికల్స్ దేహంలోని ఆరోగ్యకరమైన కణాలను నశింపచేస్తుంటాయి)ను నియంత్రిస్తాయి. క్యాబేజ్, పాలకూర, ఇతర ఆకు కూరల్లో 'ఏ.సి, ఈ' విటమిన్‌లతోపాటు ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ దేహంలో వ్యాధినిరోధక శక్తిని పెంచేవే. కాబట్టి వీటిని సమృద్ధిగా తీసుకోవాలి. వండే ముందు ఆకు కూరలను వేడినీటిలో ముంచి కడగడం మంచిది. డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో విటమిన్‌లు, ఖనిజలవణాలుంటాయి. ఇవి దేహ నిర్మాణానికి దోహదం చేస్తాయి. సహజమైన చక్కెరలు, ప్రోటీన్‌లు దేహానికి శక్తినిస్తాయి. స్వచ్ఛమైన పుల్లటి పెరుగు కూడా దేహంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. మన ఆహారంలో ఉపయోగించే పసుపు, ఆవాలు, ఇంగువ, ధనియాలు, మెంతులు, లవంగాలు, మిరియాలు, దాల్చిన చెక్క, వెల్లుల్లి, అల్లం, కరివేపాకు మంచి ఔషధాలు. ఇవి దేహంలో నిల్వ చేరిన వ్యర్థాలను, విషాలను విసర్జింపచేస్తాయి. కాబట్టి దేహం ఎప్పటికప్పుడు పరిశుభ్రమవుతుంటుంది. దాంతో వ్యాధి నిరోధకత కూడా సమర్థంగా పని చేస్తుంది. కాబట్టి రోజూ ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి. కరోనా భయంతో మాంసాహారం మీద భయం పట్టుకున్న మాట వాస్తవమే. కానీ ఆరోగ్యకరంగా వండిన మాంసాహారాన్ని తినవచ్చు. మాంసాహారంలో ఉండే ప్రోటీన్‌లు, జింక్, ఐరన్, ఒమేగా-3 తోపాటు ఇతర పోషకాలు దేహానికి అవసరం. మాంసాహారంలో ఔషధగుణాలున్న సుగంధద్రవ్యాలను వాడడం మంచిది. ఈ జాగ్రత్తలన్నీ దేహాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడానికే. దేహం ఆరోగ్యంగా ఉన్నంత కాలం బయటి నుంచి ఎదురయ్యే అనేక వైరస్‌లకు వ్యతిరేకంగా తనంతట తానే పోరాడేశక్తిని కలిగి ఉంటుంది.

# పనస వ్యర్థాలతో

## అల్ట్రాకెపాసిటర్లు



పనసపండులో మనం తినేది పిసరంతైతే.. వృథాగా పారబోసేది బోలెడంత. అయితే ఆస్ట్రేలియా యూనివర్శిటీ శాస్త్రవేత్తలు ఈ వ్యర్థానికి కొత్త అర్థం చెప్పారు. పనసతోపాటు దీని తోబుట్టువుగా భావించే డ్యూరియన్ పండు వ్యర్థాలను విద్యుత్తును నిల్వ చేసుకోగల అల్ట్రా కెపాసిటర్లుగా మార్చవచ్చునని వీరు ప్రయోగాత్మకంగా నిరూపించారు. అల్ట్రా కెపాసిటర్లకు, బ్యాటరీలకు కొంచెం తేడా ఉంటుంది. రెండింటిలోనూ విద్యుత్తును నిల్వ చేసుకోవచ్చుగానీ.. అల్ట్రా కెపాసిటర్లలో విద్యుత్తు విడుదల చాలా వేగంగా జరిగిపోతుంది. అంతే వేగంగా ఛార్జ్ కూడా అవుతుంది. వీటితో కొన్ని సెకన్లలోనే మన ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేసుకోవచ్చు. పనస, డ్యూరియన్ పండ్ల వ్యర్థాలను తాము ముందుగా కార్బన్ ఏరోజెల్‌గా మార్చామని, ఈ ఏరోజెల్ సాయంతో ఎలక్ట్రోడ్‌లను నిర్మించి పరీక్షించినప్పుడు ఆశ్చర్యకరమైన ఫలితాలు లభించాయని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త విన్సెంట్ జేమ్స్ తెలిపారు.ఇప్పటికే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అల్ట్రా కెపాసిటర్ల కంటే పనస, డ్యూరియన్ పండు వ్యర్థాలతో చేసిన అల్ట్రా కెపాసిటర్ల సామర్థ్యం చాలా ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని చెప్పారు. ఈ కొత్త అల్ట్రా కెపాసిటర్లను చాలా చౌకగా తయారు చేసుకోవచ్చు కాబట్టి.. ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను చౌకగా రీఛార్జ్ చేసుకునేందుకు ఇవి బాగా ఉపయోగపడతాయని విన్సెంట్ గోమ్స్ వివరించారు. భూతాపోన్నతి నేపథ్యంలో వాతావరణ మార్పులను అడ్డుకునేందుకు సంప్రదాయేతర ఇంధన వనరులను మరింత సమర్థంగా ఉపయోగించుకునేందుకు ఈ కొత్త అల్ట్రా కెపాసిటర్లు ఎంతో ఉపయోగపడతాయని విన్సెంట్ గోమ్స్ చెప్పారు.

# పిందె విందు



వేసవికాలం వస్తోందంటే ఎండలు మండుతుంటాయి... ఒక పక్క నుంచి వడగాడ్పులు మరో పక్కనుంచి మామిడి గాలులు వీస్తాయి కాయలు పెద్దవయ్యే వరకు ఊరుకోగలమా... చెట్టు కింద రాలిన పిందెలను ఏరి ఏదో ఒకటి చేసేయొద్దు... పిందే కదా అని ఏరి పారేయద్దు... అందులోనూ రుచి ఉంది... తిని చూడండి... మీకు నచ్చి తీరుతుంది... కావాలంటే ఈ పిందె మీద ఒట్టు... పిందె విందు చేసుకు తిందాం...

**వడు మాంగా కావలసినవి:** మామిడి పిందెలు – రెండు కప్పులుబీ (మామిడి పిందెలు గుండ్రంగా ఉండాలి)బీ ఉప్పు – తగినంత (రాతి ఉప్పు మంచిది. మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి)బీ నువ్వుల నూనె – 2 టేబుల్ స్పూన్లు. పొడి కోసం: ఎండు మిర్చి– 20బీ మెంతులు –అర టీ స్పూనుబీ ఆవాలు – ముప్పావు టీ స్పూనుబీ పసుపు – కొద్దిగాబీ ఇంగువ – పావు టీ స్పూను. తయారీ:ˇముందుగా మామిడి పిందెలను శుభ్రంగా కడిగి, పొడి వస్త్రంతో తుడిచి, కాసేపు నీడలో ఆరబెట్టాలిˇఒక పాత్రలో ఆరిన మామిడి పిందెలు వేసి వాటి మీద నూనె వేసి బాగా కలపాలి (అలా చేయడం వల్ల నూనె అన్ని మామిడి పిందెలకు పడుతుంది)ˇబాణలిలో కొద్దిగా నూనె వేసి ఆవాలు, మెంతులు, ఎండుమిర్చి వరసగా ఒక దాని తరవాత ఒకటి వేసి వేయించి చల్లారాక, ఉప్పు, ఇంగువ జత చేసి మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలిˇపావు కప్పు నీళ్లను మరిగించి చల్లార్చాక, పొడికి జత చేసి మెత్తటి ముద్దలా అయ్యేలా చేయాలి ˇఈ మిశ్రమాన్ని మామిడిపిందెల మీద పోసి కిందకి పైకి బాగా కలపాలిˇరోజుకి మూడు నాలుగుసార్ల చొప్పున అలా సుమారు మూడు రోజులు కలపాలి ˇమామిడిపిందెలు మెత్తగా అయ్యి తినడానికి అనువుగా తయారవుతుంది.

**మామిడి ఔషధం** వేసవి వస్తోందనే సమాచారాన్ని మామిడి కాయలు మోసుకొస్తాయి. ఆ సమాచారంతో పాటు ఆరోగ్యాన్నిచ్చే విటమిన్లు, మినరల్స్‌నూ తీసుకొస్తాయి. మండు వేసవి రాక ముందే అందరినీ నోరూరించే మామిడి కాయల వల్ల మంచి ఆరోగ్యం వస్తుంది ˇమామిడిలో పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది ˇక్యాన్సర్ ప్రమాదాన్ని నివారిస్తుంది ˇకొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గిస్తుందిˇమామిడిలో అధిక మొత్తంలో ఉండే పెక్టిన్, పీచు పదార్థం రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. పెక్టిన్.. ప్రోస్టేట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉంచుతుంది ˇబరువు పెరగడానికి సహాయపడుతుంది ˇరక్త హీనతను తగ్గిస్తుందిˇమామిడిలో ఐరన్ సమృద్ధిగా ఉండటం వల్ల, గర్భధారణ సమయంలో గర్భిణీలకు అవసరమైన ఇనుము వీటి ద్వారా పుష్కలంగా లభిస్తుంది ˇమొటిమల నివారణకు మామడి చక్కని ఔషధం. చర్మానికి అడ్డు పడే రంధ్రాలు తెరుచుకోవటం వల్ల మొటిమలు ఏర్పడటాన్ని నివారిస్తుంది ˇవృద్ధాప్యాన్ని నివారిస్తుందిమామిడికాయలో ఉండే ఏ, సి విటమిన్లు శరీరంలో అధికమొత్తం కొల్లాజెన్ ప్రోటీన్ ఉత్పత్తి చేయడానికి సహాయం చేస్తాయి ˇమామిడికాయలో అధికంగా ఉండే విటమిన్ బి 6 మెదడు చురుకుగా పనిచేయడానికి ఉపకరిస్తుంది ˇరోగనిరోధక శక్తి పెంచుతుంది ˇమామిడిలో అధిక పరిమాణంలో ఉండే బీటా కెరొటిన్ అనే కెరొటినాయిడ్ వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుందిˇకంటి ఆరోగ్యానికి మామిడి చక్కని ఔషధం. మామిడికాయ ముక్కలు ప్రతిరోజూ తీసుకుంటే విటమిన్ ఏ లభిస్తుంది. తద్వారా రేచీకటి, కళ్లు పొడిబారడం వంటి సమస్యలు దూరమై, కంటి చూపు మెరుగుపడుతుందిˇపచ్చి మామిడికాయ రసంలో నీళ్లు, కొంచెం పంచదార కలిపి తాగితే శరీరం చల్లగా మారి, వేసవిలో వడదెబ్బ ప్రమాదాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందిˇసూర్యుని వేడి వల్ల మన శరీర వేడి తగ్గక పోతే, మూత్రవిసర్జన ఆగి, మూత్రపిండాలు విషపదార్థాలతో నిండే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించడానికి మామిడికాయ ఎంతో ఉపయోగపడుతుంది.

**కన్ని మాంగా అచార్ :** కావలసినవి: మామిడి పిందెలు – కేజీబీ కారం – 4 టేబుల్ స్పూన్లుబీ ఉప్పు – పావు కేజీబీ ఇంగువ – టీ స్పూనుబీ ఆవాలు – 50 గ్రాములు (పొడి చేయాలి).

**తయారీ:** ముందుగా మామిడిపిందెలను శుభ్రంగా కడిగి పొడి వస్త్రంతో తుడిచి, తడి పోయేవరకు ఆరబెట్టి, ముచికలు కట్ చేయాలిˇతగినన్ని నీళ్లకు ఉప్పు జత చేసి మరిగించి చల్లార్చాలి ˇఒక పెద్ద జాడీలో ముందుగా మామిడి పిందెలు వేసి, వాటి మీద నీళ్లు పోసి (పిందెలన్నీ మునగాలి) మూత పెట్టి, మూడు రోజులు అలాగే ఉంచాలిˇనాలుగవ రోజున నీళ్లను వడకట్టి పిందెలు వేరు చేయాలిˇఈ నీటికి కారం, ఇంగువ, ఆవ పొడి జత చేసి బాగా కలపాలిˇఈ నీటిని మళ్లీ జాడీలో పోసి, ఆ పైన మామిడి పిందెలు వేసి బాగా కలిపి మూత గట్టిగా బిగించి, సుమారు వారం రోజుల తరవాత తీసి వాడుకోవాలి.

**కదు మాంగా అచార్ : కావలసినవి:** మామిడి పిందెలు – 5బీ ఆవాలు – టీ స్పూనుబీ కరివేపాకు –రెండు రెమ్మలుబీ పచ్చిమిర్చి – 6బీ పసుపు – పావు టీ స్పూనుబీ మెంతి పొడి – టీ స్పూనుబీ కారం – 2 టీ స్పూన్లుబీ ఉప్పు – తగినంతబీ నూనె– 4 టేబుల్‌స్పూన్లు.

**తయారీ:**ˇమామిడిపిందెలను శుభ్రంగా కడిగి, తడిపోయేవరకు ఆరబెట్టి, చిన్న చిన్న ముక్కలుగా తరిగి పక్కన ఉంచాలిˇబాణలిలో నూనె వేసి కాగాక ఆవాలు వేసి చిటపటలాడించాలిˇకరివేపాకు, పచ్చిమిర్చి తరుగు వేసి వేయించాలిˇపసుపు, కారం కూడా వేసి బాగా వేయించి, చిన్న కప్పుడు నీళ్లు, ఉప్పు వేసి మరిగించాలి ˇచివరగా మామిడికాయ ముక్కలు వేసి సుమారు పది నిమిషాలు ఉడికించాలి ˇమిశ్రమం దగ్గరపడి చిక్కగా తయారయ్యాక, గాలిచొరని సీసాలోకి తీసుకోవాలిˇ(ఇష్టపడేవారు కొద్దిగా బెల్లం తురుమును ఎండబెట్టి కలుపుకోవచ్చు)

## స్ప్రౌటెడ్ మిలెట్ దోసె,

# ఇడ్లీ విత్ జింజర్ చట్నీ

పిండి కోసం కావలసినవి: స్ప్రౌట్స్ – ఒక కప్పు (జొన్నలు, రాగులు, సజ్జలు)బీ ఉప్పుడు బియ్యం –ఒక కప్పుబీ మినపప్పు – ఒక కప్పుబీ మెంతులు – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంత.

చట్నీ కోసం కావలసినవి: ధనియాలు – 2 టేబుల్ స్పూన్లుబీ పచ్చి సెనగ పప్పు – 2 టేబుల్ స్పూన్లుబీ అల్లం – చిన్న ముక్కబీ వెల్లుల్లి రెబ్బలు – 3 (లేకపోయినా పరవాలేదు)బీ మెంతులు – అర టీ స్పూనుబీ జీలకర్ర – ఒక టీ స్పూనుబీ ఎండు మిర్చి – 12బీ కరివేపాకు – పావు కప్పుబీ ఇంగువ – అర టీ స్పూనుబీ చింతపండు –పావు కప్పు కంటె ఎక్కువబీ బెల్లం పొడి – పావు కేజీ

**పిండి తయారీ:** ఉప్పు మినహా పిండి కోసం చెప్పిన మిగతా పదార్థాలకు తగినన్ని నీళ్లు జత చేసి, సుమారు నాలుగు గంటలసేపు నానబెట్టాలిˇనీళ్లు ఒంపేసి, నానబెట్టిన వాటిని గ్రైండర్‌లో వేసి మెత్తగా రుబ్బాక, ఒక పాత్రలోకి తీసుకోవాలిˇసుమారు ఎనిమిది గంటలపాటు ఈ పిండిని నానబెట్టాలిˇఈ పిండితో దోసెలు, ఇడ్లీలు తయారుచేసుకోవచ్చుˇఅల్లం చట్నీతో అందించాలిˇఈ అల్పాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిది.అల్లం చట్నీ తయారీ: చింతపండుకు తగినన్ని నీళ్లు జత చేసి కొద్దిసేపు నానబెట్టాలిˇస్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక, ధనియాలు, పచ్చి సెనగ పప్పు, లవంగాలు, మెంతులు, జీలకర్ర, ఎండు మిర్చి, కరివేపాకు, అల్లం ముక్క వేసి వేయించి ఒక పాత్రలోకి తీసుకోవాలిˇబాగా చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేయాలిˇనానబెట్టిన చింతపండు, కొద్దిగా నీళ్లు జత చేసి మరోమారు మిక్సీ పట్టాలిˇబెల్లం పొడి, ఉప్పు జత చేసి పచ్చడి మెత్తగా అయ్యేవరకు మిక్సీ పట్టాలిˇదోసె, ఇడ్లీలతో అందించాలి. ఇటువంటి ఆరోగ్యకరమైన వంటకాలను బామ్మలు, అమ్మమ్మలు మాత్రమే చెప్తారు. ఇందులో నూనె ఎక్కువగా వాడలేదు. మినుముకు విరుగుడైన అల్లం చట్నీతో తినడం వల్ల శరీరం గట్టి పడుతుంది.



# కలహాల కాపురానికి బైబై

ఆలుమగల బంధంలో చిన్న చిన్న అలకలు అందంగా ఉంటాయి. కవ్వింపులు జీవితంలో కొత్తదనాన్ని నింపుతాయి. అవి మితిమీరితేనే సమస్య. ఎందుకా పరిస్థితి... అలాంటి అలకలు, చికాకుల నుంచి బయటపడాలంటే ఏం చేయాలోతెలుసుకుందామా... ప్రణీత, ప్రణయ్ ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఒకే సంస్థలో పనిచేస్తున్నారు. మొదటి ఏడాది ఇద్దరూ జాలీగా గడిపేశారు. రోజులు గడిచేకొద్దీ ఇంటిపనులు పంచుకునే విషయంలో కీచులాడుకోవడం మొదలుపెట్టారు. పెళ్లి చేసుకుని తొందరపడ్డామని ఒకరినొకరు నిందించుకుంటున్నారు. ఇదేమైనా పరిష్కారం కాని సమస్యా? రవళి, నితిన్‌లది పెద్దలు కుదిర్చిన పెళ్లే. ఇన్నాళ్లు ఉమ్మడి కుటుంబంలో ఉన్న వారు ఈ మధ్యే వేరు కాపురం పెట్టారు. అప్పటి నుంచి మొదలయ్యాయి గొడవలు. కారణం తన సంపాదనంతా ఆమె వృథా చేస్తుందంటాడు నితిన్. ఇంటికోసమే కదా! ఖర్చుపెడుతున్నా అంటుంది రవళి.

**దీనికి ముగింపు లేదా?** పైన చెప్పిన ఉదాహరణలే కాదు...టీ నుంచి టీవీ రిమోట్ వరకూ ఏ కారణానికైనా ఇద్దరి మధ్యా పోరు మొదలవ్వొచ్చు.

ఇలాంటి మనస్పర్థలు, అపోహలతో మొదలైన విభేదాలే విడిపోయేంత అగాథాన్ని సృష్టిస్తాయి. భర్త అనారోగ్యంతో ఉన్నాడు కాబట్టి.. రోజూ లడ్డూలు పెడితే మంచిదని ఎవరో చెప్పడంతో అదే చేసిందామె. అతడు అది భరించలేక కోర్టు మెట్లెక్కడం చదివే ఉంటాం. ఇలాంటి సమస్యల్ని కోర్టు వరకూ తీసుకెళ్లకుండా... ఎంత త్వరగా పరిష్కరించుకుంటే కాపురం అంత సజావుగా సాగుతుంది. ఎలాగంటే..

**మనసు తెలుసుకోండి...** పెళ్లికాక ముందే... భాగస్వామి మనసు తెలుసుకోవడం మంచిది. అలాని అవతలివారిని మెప్పించాలని ముసుగేసుకోవద్దు. మీరు మీరులా ఉండటం వల్ల భవిష్యత్తులో వచ్చే చాలా సమస్యలకు ముందే అడ్డుకట్ట వేయవచ్చు. పెళ్లయిపోయింది కదాని భాగస్వామి మనసు మీకు పూర్తిగా తెలుసని అనుకోవడమూ సరికాదు. సందర్భాన్ని బట్టి ఎదుటివాళ్లు మారిపోవచ్చు. ఆ పరిస్థితుల్ని అర్థంచేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఎదురయ్యే చిన్న సమస్యల్ని దిద్దుకునే ప్రయత్నం చేయాలి. నచ్చని విషయాలను పదే పదే ప్రస్తావించడం, పాత గొడవల్ని తవ్వడం చేస్తుంటే... ఇద్దరి మధ్య దూరం మరింత పెరుగుతుంది.

**సున్నితంగా చర్చించుకోవాలి...** పెళ్లికి ముందే... పిల్లల్ని ఎప్పుడు కనాలి, పెళ్లి తరువాత ఉద్యోగం చేయాలా వద్దా... పంచుకోవాల్సిన బాధ్యతలు, కుటుంబంతో కలిసుండాలా లేదా అనేవి మాట్లాడుకుంటే మంచిది. ఆ తరువాతే భవిష్యత్తు నిర్ణయాలు, ఇతర అంశాలను చర్చించుకోవాలి. సమస్య ఎలాంటిదైనా సరే భార్యాభర్తలే పరిష్కరించుకునేలా చూసుకోవాలి. ఇద్దరి మధ్య అవగాహన ఉంటే మూడో వ్యక్తి ప్రమేయం ఉండదు. ఇరు కుటుంబాల మధ్య పారదర్శకత, సఖ్యత ఉంటే... భవిష్యత్తులో చాలా సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

**కలిసి నిర్ణయించుకునేలా...** దంపతులిద్దరి మధ్య నమ్మకం లేకపోతే కాపురం సజావుగా సాగదు. అన్యోన్యత లోపిస్తే రాజీ పడాలనే తత్వం తగ్గిపోతుంది. ఒకరికొకరు గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ.. అభిప్రాయ భేదాలకు ముగింపు పలికితే ఏ సమస్యా ఉండదు. ఇది సాధ్యం కావాలంటే... ఎలాంటి నిర్ణయమైనా ఇద్దరూ కలిసి తీసుకునేలా చూసుకోవాలి. ఆర్థికం, పిల్లలపెంపకం, ఉద్యోగం... ఏదయినా సరే అది ఇద్దరి నిర్ణయం అయ్యుండాలి. వీలైనంతవరకూ రహస్యాలు లేకుండా చూసుకుంటే మరీ మంచిది. ముఖ్యంగా సంపాదించే వారిదే పైచేయి అనుకోవద్దు. ఏ నిర్ణయాలు తీసుకున్నా, ఎవరెంత సంపాదిస్తున్నా కలిసి చర్చించుకోవాలి.

**సాయం చేసేలా...** చిన్న చిన్న ఆనందాలే బంధాలను దృఢంగా మారుస్తాయి. ముఖ్యంగా కలిసి ఇంటిపనులు చేసుకోవడం, ఎంత తీరిక లేకపోయినా తరచూ మాట్లాడుకోవడం తప్పనిసరి. ఎప్పుడూ ఎదుటివ్యక్తిలోని ప్రత్యేకతల్నే గమనించాలి. తరచూ ప్రేమను వ్యక్తం చేయడం తప్పనిసరి. ప్రతిదాన్ని భూతద్దంలో చూడకూడదు. భాగస్వామి ఒకమాట తూలినా... మరో మాట అనడం కన్నా మీ బాధను తెలియజేయాలి.

**వ్యక్తిగత జీవితం ముఖ్యం...** ఒకప్పుడు దంపతులంటే... 'నాకు నువ్వు... నీకు నేను..' అని అనుకునేవారు. ఇప్పుడు అలానే ఉంటున్నారు కానీ... స్త్రీలూ పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఇద్దరికీ స్నేహితులు, సహోద్యోగులు... ఇలా చాలామందే ఉంటారు. దీన్ని గుర్తుంచుకుని ఒకరికొకరు స్వేచ్ఛ ఇచ్చుకోవడం మంచిది. ఒకరి వ్యక్తిగత అభిరుచుల్ని మరొకరు గౌరవించడం, ప్రోత్సహించడం మంచిదే. అది ఒకరిపై మరొకరికి నమ్మకాన్ని, భరోసానీ అందిస్తుంది. జీవితం సంతోషంగా సాగిపోయేలా చేస్తుంది.

**వాదనలెందుకు...** భార్యాభర్తల అనుబంధంలో అపోహలు, కోపతాపాలు...అన్నీ ఉంటాయి. 'తమలపాకుతో తానొకటంటే... తలుపుచెక్కతో నే రెండిస్తా' అనే ధోరణికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఒకరికి కోపం వచ్చినప్పుడు మరొకరు అర్థం చేసుకుని మౌనంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ఒకవేళ కోపంలో ఏదైనా మాట అంటే... కొంత సమయం తరువాత క్షమాపణ చెప్పడానికి వెనుకాడొద్దు. దగ్గరకు తీసుకొని మళ్లీ ఇలాంటివి జరగవు అనే భరోసా ఇవ్వాలి. ముఖ్యంగా పిల్లల ముందు ఎలాంటి విషయాలైనా పెద్దవిగా చేసి గొడవలు పెట్టుకోవడం సరికాదు. భార్యాభర్తల గొడవలు చిన్నతˇనం నుంచీ పిల్లల మనస్తత్వంపై ప్రభావం చూపే అవకాశం ఎక్కువని అధ్యయనాలు చెబుతున్నాయి. ఏదయినా వాదన మొదలైనప్పుడు ఉద్వేగాలు, ఉద్రేకాలకు లోనుకాకూడదు. ఒకవేళ ఎంత చెబుతున్నా ఎదుటివారు విననప్పుడు ఉత్తరం రూపంలో మీ అభిప్రాయం తెలియజేయాలి. మీ సమస్య తీవ్రత వారికి తెలుస్తుంది. భాగస్వామి నుంచి ఏదయినా మార్పు కోరుకుంటే అందులో వ్యక్తపరచాలి. నచ్చని విషయాలను నిర్మొహమాటంగా చెప్పాలి.



# మనసున్న మారాజు

# గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ
- ఉపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పనిచేస్తా..
- చిలమాను చేను హైస్కూల్లో లో భారీ విజయోత్సవ సభ
- విజయోత్సవ సభపాల్గొన్న తెదేపా శ్రేణులు, అభిమానులు
- మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో స్వాగతం పలికిన
- గున్నం సేవా ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి
- చిలమాను చేను ఎస్సీ ఎస్టీ కాలనీ పేరు డాక్టర్ నిలవలు విజయశ్రీ పేరు నామకరణం
- గున్నం సేవా ట్రస్ట్ అధినేత గుండమ్మ రెడ్డి మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో
- మంచినీటి పైపులైన్లు ఏర్పాటు





**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** ప్రార్థించే పెదవుల కన్నా. సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తి అక్షర సత్యం. నాయకుడంటే నడిపించే వాడే కాదు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న వాడే నిజమైన నాయకుడు. అటువంటి మంచి మనసున్న ప్రజా సేవకుడు గున్నం సేవా ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి అని చెప్పడంలో సందేహం లేదు అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గున్నం సేవా ట్రస్ట్ అధినేతగా, రాజకీయ నేతగా ఓజిలి మండలం లోని ఉన్నటువంటి అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి. పేద ప్రజానీకానికి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలపై నేతల సైతం ఫిదా అవుతున్నారని చెప్పడంలో సందేహం లేదు అని



ఆమె అన్నారు.ఒకవైపు తెలుగుదేశం పార్టీ అగ్ర నేతగా నాయకుల తో,కార్యకర్తలతో కలిసి గ్రామాలలో పర్యటిస్తూనే మరోవైపు ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం అందిస్తూ మనసున్న మహారాజుగా, ప్రజా సేవకుడిగా గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్నారని ఆమె తెలిపారు.అధినేత చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తూ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రన్న పాలనను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిది ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు.

అండగా నిలబడడం మనందరి అదృష్టంగా భావిస్తున్నాను అని ఆమె అన్నారు. భట్లకనుపూరు గ్రామాన్ని ఎంత డెవలప్ చేశారో అలాగే చిలమాను చేను హైస్కూల్ స్ని కూడా ఆయన దత్తత తీసుకొని హైస్కూల్ లో సైన్సులాబ్ కింద సోషల్ లాబ్ ఏర్పాటు చేశారు అని కొనియాడారు. ఈ స్కూల్లో అభివృద్ధి చూస్తే ప్రైవేట్ స్కూల్స్ లో కూడా ఉండదని ఇంటర్నేషనల్ స్కూల్స్లో మాత్రమే ఇలాంటి ఫెసిలిటీస్ ఎమినిటీస్ ఉంటాయని ఆమె అన్నారు. ఎంతో మనసున్న మారాజు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి కి నా తరపున, మండల ప్రజలు తర ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలాన్ని చిలమాను చేను ఎస్సీ గిరిజన

చేయాలని గున్నం సేవ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఇంకా గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. జూలై 1వ తేదీన పెన్షన్లు కార్యక్రమం జరుగుతున్న కారణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు హామీ ఇచ్చినట్టే మూడు నెలలు కలిసివేయి రూపాయలు పెంచి అలాగే జూలై నెలలో 4000 కలిపి ?7,000 జూలై 1వ తేదీ అందిస్తున్నారు కాబట్టి చంద్రబాబు నాయుడు కి సులూరుపేట నియోజకవర్గ ప్రజల తరపున, ఓజిలి మండలం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జూలై 1 తేదీన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు దగ్గరుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సూళ్ళురూపేట నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటిసారి మహిళ అభ్యర్థిగా పోటీ చేసిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఓపిక ఉన్నంత వరకు కాదు ఊపిరి ఉన్నంత వరకు ప్రజలు అభివృద్ధి కోసం పనిచేస్తానని సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు.

మొట్ట మొదటిసారిగా సూళ్లూరుపేట శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసిన తనను అక్కున చేర్చుకొని విజయతీరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో తన తండ్రి నియోజవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యంతో కలిసి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని తెలిపారు. కష్టం వచ్చిందని కబురు పెడితే తమ కళ్ళ ముందుండేలా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఆమె తెలిపారు. తను సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులకు భరోసా ఇచ్చారు.

– గున్నం సేవా ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్లమానుచెను గ్రామానికి వెళ్ళినప్పుడు తమకు నీటి సమస్య అధికంగా ఉందని తెలియజేయడంతో అప్పటికప్పుడే స్పందించిన గున్నం సేవ ట్రస్ట్ అధినేత, టిడిపి సీనియర్ నేత గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి కాలనీవాసులు వారికి తెలియజేయడంతో స్పందించి ఆధర్య పడకండి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి నేను మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని నీకేలాంటి అవసరాలు వచ్చినా నేనున్నాను అని వారికి భరోసా కల్పించారు. వెంటనే తన సొంతనిధులతో సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి కొత్త బోరు మోటార్ పైపులైను ఏర్పాటు చేసి ఆ గ్రామ ప్రజల నీటి సమస్యను తీర్చి మాట నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవం విజయశ్రీ , మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం చేతుల మీదగా ప్రారంభించారు. ముందుగా బిల్లామానుచెను గ్రామానికి విచ్చేస్తున్న శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీకు టిడిపి అగ్ర నాయకులు గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లికార్జున్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు లతో కలిసి రాచపాలెం జాతీయ రహదారి నుండి వందల సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి, మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కి ఘన స్వాగతం పలికారు.

–మంచి మనసున్న మహారాజు గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి



వేసే ప్రతి అడుగు చేసే ప్రతి ఆలోచన నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే ఉంటుందని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో సులూరుపేట నియోజకవర్గాన్ని అత్యధిక నిధులు తీసుకోవచ్చి అభివృద్ధి చేసి చూపుతానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు.

–నా కుమార్తె గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను

మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సూళ్లూరుపేట శాసనసభ్యులుగా తన కుమార్తెకు అవకాశం కల్పించి గెలుపుకు కృషిచేసిన ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మీకు రుణపడి ఉంటానని మీ నమ్మకాన్ని ఉమ్ము చేయనని నియోజకవర్గాన్ని మండలాలని అభివృద్ధి చేస్తామని నాకన్నా నా కుమార్తె చురుకుగా పనిచేస్తుందని సులూరుపేట నియోజకవర్గానికి నంబర్ వన్ గా తీర్చిదిద్దుతుందని ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి అండగా ఉంటూ అభివృద్ధికి పాటుపడుతూ మీ రుణం తీర్చుకుంటామని ఆయన అన్నారు. ఓజిలి మండలంలోని నాయకులందరినీ ఒక తాణిపైకి తీసుకువచ్చి అందరిని కలుపుకొని ఒడిదుడుకులను ఎదుర్కొని తన బిడ్డ గెలుపుకు కృషిచేసిన గున్నం సేవా ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి గున్నంరెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి లాంటివారు మనకు దొరకడం మన పార్టీలోకి రావడం దేవుడు ఇచ్చిన బహుమానం అని మంచి మనసు కలిగిన ప్రజలకు సేవ చేసే వ్యక్తిని మన పార్టీలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటివారు రానున్న రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతులు సంపాదించి ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాలలో స్థానిక నాయకుల సహకారంతో అభివృద్ధి చేసి చూపుతామని ఆయన తెలిపారు.

–వైకాపా నాయకులను పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదు

వైకాపా నాయకులను ఎట్టి పరిస్థితులను తెలుగు దేశం పార్టీ లోకి పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తే లేదని మాజీ ఎంపీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుల నిర్ణయం తీసుకొని వారు ఖచ్చితంగా చెబితేనే వాళ్ల నిర్ణయం మేరకే పార్టీలోకి తీసుకోవడం జరుగుతుందని నెలలు

ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

మంచి మనసున్న మహారాజు, మంచి వ్యక్తిత్వం కలిగిన మనిషి గున్నం సేవా ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. అలాంటి మంచి మనసున్న వ్యక్తి పార్టీలోకి రావడం పార్టీకే గర్వ కారణమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాంచారయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమన్ రెడ్డి, ఓజిలి ఎస్సై రవిబాబు, విద్యుత్ శాఖ ఏఈ,టిడిపి మండల అధ్యక్షుడు గజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఏఎంసి మాజీ చైర్మన్ శిరసంబేటి విజయ భాస్కర్ రెడ్డి, 786 రఫీ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్డ్ ఉయ్యాల ప్రవీణ్, టీడీపీ యువ నాయకులు నెలవల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,టిడిపి నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, కుందం సొసైటీ మాజీ అధ్యక్షులు కనుమూరు గోపాల్ రెడ్డి. కురగుండ సొసైటీ మాజీ అధ్యక్షులు ఎద్దల ధనుంజయ రెడ్డి, టిడిపి నాయకులు బచ్చల రవీందర్ రెడ్డి, శిరసంటేటి చైతన్య కృష్ణారెడ్డి, కొండూరు ఈశ్వర్ రాజు, కీర్తి పాటి అర్జున్ రాజు, తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్, కార్తీక్ రాజు,కొండూరు సురేష్



ప్రాణమున్నంతవరకు సులూరుపేట నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని కష్టపడి పని చేస్తానని ప్రతి మండలాన్ని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని ప్రజలకు సంక్షేమ పథకాలు నంద్యాల కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆదివారం ఓజిలి మండలంలోని చిలమానుచేను గ్రామంలో గున్నం సేవ ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వారికి గున్నంసేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి వారికి కనీవిని ఎరుగని రీతిలో భారీ ర్యాలీ నిర్వహించి భారీ గజమాలతో మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో, డీజే లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చిలమాను చేను ఎస్టీ కాలనీ ఎస్సీ కాలనీలో పైపులైను మరమ్మత్తులు ఏర్పాటుచేసి ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆ కాలనీకి డాక్టర్ నిలవలు విజయశ్రీ కాలనీగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి టిడిపికి ఆయన

కాలనీని నంబర్ వన్ గా డెవలప్ చేస్తారని ఆయనే హామీ ఇచ్చారని. గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి తప్పకుండా ఆయన హామీలను అమలు చేస్తారని ఆయన మనకు దేవుడు పంపిన వరమని అలాంటి మంచి మనిషి పార్టీలోకి రావడం గర్వంగా ఉందన్నారు. అలాగే నేను కూడా నా వంతు కృషి నేను చేస్తాను మీరందరూ నన్ను నమ్మి గెలిపించినందుకు సులూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాను అని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాగైతే నేను ప్రచారంలో ప్రతి గ్రామానికి వెళ్లి ఓట్లు అడిగాను అలాగే ప్రతి గ్రామానికి వెళ్లి సమస్యలు తెలుసుకొని వాటికీ పరిష్కారం దిశగా ముందుకు నడుస్తానని మీ అందరి ముందు హామీ ఇస్తున్నానన్నారు. చిలమాను చేను గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.చిలామాను చేను ఎస్సీ గిరిజన కాలనీకి గున్నం సేవా ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆ కాలనీకి డాక్టర్ నెలవల విజయ్ శ్రీ అనే నా పేరు పెట్టినందుకు ఆయనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు అండగా నిలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు



కుమార్ రాజు,అలిమిటె మల్లికార్జున్ ఫ్రాంక్లిన్, మధుసూదన్, పారిచర్ల వెంకటరమణయ్య, నన్ను వెంకటేశ్వర్లు, కాటూరు కోటేశ్వరరావు, నాగయ్య, పి.హేమంత్ కూమార్,టి. వెంకయ్య,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు,

# మొక్కను నాటండి, అమ్మపై గౌరవాన్ని చాటుకోండి

మోదీ. అరకు కాఫీ అద్భుతం అని కొనియాడారు.

**ఇంకేం మాట్లాడారంటే..**

అమృత్ మహోత్సవ్ సందర్భంగా దేశవ్యాప్తంగా 60 వేల అమృత్ సరోవర్స్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. పారిస్ సమ్మర్ ఒలింపిక్స్ 2024 లో పాల్గొననున్న క్రీడాకారులకు బెస్ట్ విషెస్ చెప్పారు మోదీ. త్వరలోనే వాళ్లను స్వయంగా కలుస్తానని తెలిపారు. చీర్ ఫర్ భారత్ హాష్ టాగ్ పేరుతో క్రీడాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో కువైట్‌లోని రేడియోలో రోజూ ప్రసారం అవుతున్న హిందీ ప్రోగ్రామ్ గురించి మోదీ ప్రస్తావించారు. అక్కడి ఇండియన్ కమ్యూనిటీలో భారతీయ సినిమాలకు ఎంతో ఆదరణ లభిస్తోందని అన్నారు. స్థానికులూ ఇక్కడి సినిమాలపై ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. కువైట్ రేడియో ద్వారా ఇదంతా సాధ్యమైందన్న మోదీ అక్కడి ప్రభుత్వానికి థాంక్స్ చెప్పారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న అందరినీ అభినందించారు. వర్షాకాలం గురించి మాట్లాడుతూ కేరళలో తయారయ్యే కార్తుంబి అంబ్రెల్లా ని ప్రస్తావించారు. కేరళలోని అట్టప్పడిలో ఈ గొడుగులను గిరిజన మహిళలే తయారు చేస్తారు. దేశవ్యాప్తంగా వీటికి డిమాండ్ పెరుగుతోందని గుర్తు చేశారు.

# ఇండియన్ ఆర్మీ కొత్త బాస్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది

ముఖ్యంగా జమ్ముకశ్మీర్‌పై పూర్తి స్థాయి పట్టుంది. కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల్ని ఏరి వేసేందుకు స్పెషల్ ఆపరేషన్‌లు చేపట్టారు. అటు రాజస్థాన్ ఎడారిలోనూ ఇదే స్థాయిలో దూకుడు ప్రదర్శించారు. అస్సాం రైఫిల్స్‌లోనూ కమాండర్‌గా పని చేశారు ఉపేంద్ర ద్వివేది. అప్పటి నుంచి కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్స్ చేపట్టడంలో ఆరితేరిపోయారు. మొత్తం 40 ఏళ్ల సర్వీస్‌లో ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టారు. ముఖ్యంగా చైనా, పాకిస్థాన్ నుంచి వచ్చే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. దాదాపు రెండేళ్ల పాటు జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గానూ పని చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ముగ్గురు కస్టమ్స్ అధికారులపై కేసు నమోదు

చెందిన పంకజ్ గౌతమ్, సికింద్రాబాద్ కవాడిగూడకు చెందిన పేరి చక్రపాణిలపై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేశారు. 2023 మార్చి 16న శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ, భారత కరెన్సీని సీఐఎస్ఎఫ్, సీఐడబ్ల్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. నాలుగు లక్షల రూపాయలు భారతీయ కరెన్సీని తీసుకెళ్తున్న హైదరాబాద్ నగరంలోని బహదూర్‌పురాకు చెందిన ప్రైవేటు వ్యక్తితో పాటు అతడి కుమారుడి వద్ద రూ.2,93,425కి సమానమైన వివిధ దేశాల కరెన్సీని నోట్లు ఉన్నాయంటూ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దీంతో నిందితులకు సంబంధించిన హైదరాబాద్‌లో మూడు, ఢిల్లీలో ఓ చోట ఇళ్లు, కార్యాలయాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల్లో కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**కస్టమ్స్‌లో ఇంటి దొంగలు**

శంషాబాద్ ఎయిర్ పోర్టు కస్టమ్స్ విభాగంలో ఇంటి దొంగల బాగోతం బయటపడింది. విదేశీ కరెన్సీని అక్రమంగా మార్పిడి చేసినందులకు గానూ ఇద్దరు కస్టమ్స్ విభాగం ఆఫీస్ సూపరింటెండెంట్లు, ఒక ఇన్‌స్పెక్టర్‌పై సీబీఐ కేసులు నమోదు చేసింది. ఎయిర్ పోర్టు కస్టమ్స్ విభాగంలో ఓంప్రకాశ్ దత్తా ఆఫీస్‌బాయ్‌గా.. తనతో పాటు సంజయ్‌పాల్ లోడర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ గతేడాది మార్చి 16న అరైవల్ సర్వీస్‌రోడ్డులోని కారు వద్దకు వెళ్లారు. ఆ సమయంలో వారు కారులో ఉన్న మరో ఇద్దరికి విదేశీ కరెన్సీ ఇస్తున్నట్లు సీఐఎస్ఎఫ్‌లోని క్రైమ్ అండ్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన సిబ్బంది ఆ నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న వారిని బహదూర్‌పురాకు చెందిన గులామ్‌అలీ, సాజిద్‌గా గుర్తించారు. వారి నుంచి విదేశీ, భారతీయ కరెన్సీని స్వాధీనం చేసుకుంది. ఓంప్రకాశ్ దత్తాను విచారించడంతో విదేశీ కరెన్సీని తనకు కస్టమ్స్ విభాగం ఆఫీస్ సూపరింటెండెంట్లు వై.శ్రీనివాసులు, పేరి చక్రపాణి, ఇన్‌స్పెక్టర్ పంకజ్ గౌతమ్ తమకు ఇచ్చినట్లు అంగీకరించారు. సంజయ్‌పాల్‌తో కలిసి వెళ్లి ఆ నోట్లను గులాంఅలీ, సాజిద్ వద్ద మార్చుకురావాలని పంపినట్లు విచారణలో వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న కరెన్సీని సీఐఎస్ఎఫ్ అధికారులు కస్టమ్స్ ఉన్నతాధికారులకు అప్పజెప్పారు. దీనిపై ఎయిర్ పోర్టు కస్టమ్స్ కమిషనరేట్ డిప్యూటీ కమిషనర్ అలేఖ్య బల్లా ఫిర్యాదు మేరకు ఆ ముగ్గురిపై సీబీఐ కేసు నమోదు చేసింది.

# రేవంత్‌పై కాంగ్రెస్‌లో అసంతృప్తి.?

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న ఉదంతమే దీనికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి పనితీరు పట్ల సొంత కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే సగం మందికి పైగా విశ్వాసం తగ్గిందని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సొంత ఎమ్మెల్యేలే వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మెజారిటీ శాసన సభ్యులకు ఇష్టం లేదని పేర్కొన్నారు. గెలిచిన 64 మందిలో 26 మందే రేవంత్ వైపు ఉన్నారని వ్యాఖ్యానించారు. మిగిలిన 38 మంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారని, దానికి నిదర్శనమే వరంగల్‌లో ఎదురైన సంఘటన అని ఆయన అభివర్ణించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాత్రమే ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తోన్నారని, మిగిలిన వాళ్లపై నమ్మకం లేదా అని ప్రశ్నించారు. కేబినెట్ సహచరుల్లో ఈ ఇద్దరు మంత్రులు మాత్రమే రేవంత్ రెడ్డి తీసుకుంటోన్న నిర్ణయాలను స్వాగతిస్తోన్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. సొంత పార్టీలో ధిక్కార స్వరం పెరిగి పోయిందని, అందుకే తనకంటూ ఓ వర్గాన్ని పెంచుకోవడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పార్టీ కండువా కప్పుతోన్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, గంటకో హత్య జరుగుతోందంటూ మండిపడ్డారు.

# పోలవరం పూర్తికి చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం

పోలవరం ప్రాజెక్టు వద్ద అధికారులతో భేటీ అనంతరం ప్రాజెక్ట్ సైట్ను పరిశీలించారు. ఆదివారం నుంచి పోలవరంలో 4 రోజుల పాటు వారు పర్యటించనున్నారు. 2 రోజుల పాటు పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పరిశీలించనున్నారు. ఆ తర్వాత ప్రతీ నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించేలా షెడ్యూల్ రూపొందించారు. అనంతరం రెండురోజుల పాటు మేధోమథనం చేయనున్నారు. ఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్స్‌తోపాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం నిపుణులు, సీఎస్ఎంఆర్ఎస్ ప్రతినిధులు, వ్యాప్కోస్, బావర్, కెల్లర్, మేఘా కంపెనీల ప్రతినిధులు, అంతర్జాతీయ డిజైన్ సంస్థ అఫ్రి ప్రతినిధులు పోలవరం సందర్శించనున్నారు. ఆ తర్వాత నైపుణ్య ఏజెన్సీలు, వివిధ ప్రొఫెసర్లు, నిపుణులతో అంతర్జాతీయ నిపుణులు చర్చించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పోలవరం ప్రాజెక్టు ముందుకు సాగకపోవడానికి ఏర్పడిన సమస్యలను పరిష్కరించడానికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అవసరమని గుర్తించిన కేంద్ర జలసంఘం ఇప్పటికే డిజైన్లు రూపొందించేందుకు అంతర్జాతీయ డిజైన్ ఏజెన్సీ అఫ్రిని ఆశ్రయించింది. వీరికి తోడు అమెరికాకు చెందిన డేవిడ్ బి పాల్, గియాన్ ఫ్రాంకో డి సిస్కో, కెనడాకు చెందిన రిచర్డ్ డోన్నెల్లీ, సీన్ హించ్‌బెర్గర్‌లను నియమించారు. అంతర్జాతీయ డ్యాం భద్రత నైపుణ్యం, సివిల్ ఇంజినీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, జియో టెక్నికల్ ఇంజినీరింగ్ వంటి అంశాల్లో ఈ నిపుణులకు ఉన్న అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం ఉపయోగపడుతుందని కేంద్ర జలసంఘం తెలిపింది.పోలవరం ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యాం నుంచి వీరి పర్యటన మొదలుకానుంది.

ఈ క్రమంలోనే కీలక నిర్మాణాలకు సంబంధించి.. ప్రాజెక్టు ప్రారంభం నుంచి ఉన్న ఫోటోలు, అధ్యయనాలు.. ఆ టీమ్ పరిశీలించనుంది. 2018లో ఈ ఎగువ కాఫర్ డ్యాం భద్రతకు సంబంధించి నివేదిక, డ్యాం సీపేజీపై ప్రొఫెసర్ రాజు 2021లో ఇచ్చిన రిపోర్టులు.. 2022, 2023 లలో ఫీజోమీటర్ల సాయంతో సీపేజీపై జరిపిన విశ్లేషణలు, 2024 జనవరిలో సీఎస్ఎంఆర్ఎస్ సమర్పించిన నివేదిక కొత్తగా వచ్చిన అఫ్రి సంస్థ జియో టెక్నికల్ పరిశోధనల వివరాలను.. అధికారులు ఆ బృందానికి అందించనున్నారు. ఆ తర్వాత దిగువ కాఫర్ డ్యాంను పరిశీలించేలా ప్లాన్ చేశారు. ఇక ప్రధాన డ్యాం నిర్మాణాలు, ధ్వంసం అయిన డయాఫ్రం వాల్ పరిశీలన, అక్కడ ఏర్పడిన భారీగ గుంతలు, డ్యాం వద్ద భూభౌతిక పరిస్థితుల మార్పునకు చేస్తున్న ప్రయత్నాలపై ఎక్కువ దృష్టి సారించనున్నారు. ప్రస్తుతం పోలవరంలో ప్రధాన సవాళ్లన్నీ ఈ ప్రాంతాల్లో ఉండటంతో అక్కడే నిపుణుల బృందం ఎక్కువ సమయం పరిశీలించనుంది. ఆ తర్వాత రెండ్రోజుల్లో నిపుణులు, అధికారులతో వారు చర్చించనున్నారు.

# డీఎస్‌కు రేవంత్ రెడ్డి నివాళి

పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డితో పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డీఎస్ కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. హైదరాబాద్‌లోని డీఎస్ నివాసంలో డీఎస్ గుండెపోటుతో జూన్ 29న మరణించిన సంగతి తెలిసిందే. అదే రోజున రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన ఉండడంతో నేడు డీఎస్ కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "పీసీసీ అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డీఎస్ ఎంతో కృషి చేశారు. 2009లోనూ డీఎస్ సారథ్యంలో కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వచ్చింది. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా డీఎస్ ఎదిగారు. కొంతకాలం పార్టీకి దూరమైనా పార్లమెంట్ లో డీఎస్ ను సోనియాగాంధీ ఆప్యాయంగా పలకరించేవారు. పదవులపై తనకు ఎప్పుడూ ఆశ లేదని డీఎస్ అనేవారు. చనిపోయినపుడు తనపై కాంగ్రెస్ జెండా కప్పాలని డీఎస్ కోరిక. అందుకే ముఖ్య నాయకులను పంపి వారి కోరిక తీర్చాము. డీఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలబడుతుంది. కుటుంబ సభ్యులతో చర్చించి డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటాం. డీఎస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# మమ్మల్నీ అలాగే చేయమంటారా.?

ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. తామూ అలాగే ఆలోచిస్తే అనే విషయాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు నియోజకవర్గాలకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇతర పార్టీల ఎంపీలను, ఎమ్మెల్యేలను బీజేపీ పార్టీలో కలుపుకునే అవసరం తమకు లేదన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించటం సరైంది కాదన్నారు. అవసరాన్ని బట్టి కండువాలు మార్చడం వారి విజ్ఞతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. తెలంగాణలోనూ జనసేన పార్టీతో పొత్తు గురించి ప్రశ్నించగా రాష్ట్రంలో జనసేనతో కలిసి నడిచే విషయాన్ని తమ పార్టీ అధిష్టానం చూసుకుంటుందన్నారు.

# నిందితులపై చర్యలు చేపడుతున్నాం

**- రవిశంకర్ ప్రసాద్**




నీట్ వివాదంపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంపై తాము మౌనం దాల్చలేదని, చర్యలు తీసుకుంటున్నామని, నిందితులను అరెస్ట్ చేస్తున్నామని చెప్పారు. ఎంపీ రవిశంకర్ ప్రసాద్ పట్నాలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మాదిరిగా తాము మాటలకే పరిమితం కాదని పేర్కొన్నారు. తాము మాటలకు పరిమితం కాకుండా కార్యాచరణ చేపడతామని చెప్పారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన 50 ఏండ్ల తర్వాత కూడా కాంగ్రెస్ తన తప్పిదానికి క్షమాపణలు చెప్పడం లేదని దుయ్యబట్టారు. ఇక అంతకుముందు నీట్ వివాదంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. నీట్ రగడపై పార్లమెంట్ వేదికగా తాము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. ఈ ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఏం చేస్తుందనే విషయంపై తమ డిమాండ్లను లోక్‌సభ, రాజ్యసభ ముందుంచుతామని చెప్పారు. అన్ని పరీక్షలను ఎన్టీఏ ప్రైవేట్ కంపెనీల ద్వారా నిర్వహిస్తోంది, స్కామ్‌లు ఎక్కడ నుంచి వెలుగుచూస్తున్నాయో గమనించాలని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు బిహార్, గుజరాత్, మధ్యప్రదేశ్‌ల నుంచే ఈ స్కామ్‌లు బయటపడుతున్నాయని వివరించారు. ఈ వ్యవహారంపై చర్చ జరగాలని తాము పట్టుబడతామన్నారు. విద్యాశాఖ మంత్రి తొలుత పరీక్షల్లో అక్రమాలు లేవని అన్నారని, ఆపై చిన్నపాటి తప్పులు చోటుచేసుకున్నాయని చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు సీబీఐ విచారణ, ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారని జైరాం రమేష్ పేర్కొన్నారు. నీట్ వివాదం, ప్రశ్నాపత్రాల లీకేజ్, నీట్-యూజీ పరీక్ష రద్దు వంటి అంశాలకు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ విషయంలోనే కాకుండా నెట్, యూజీ, ఎన్‌సీఈఆర్‌టీకి సంబంధించి అంశాలున్నాయని చెప్పారు. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే వ్యవస్థలన్నీ ఈ వ్యవహారాలతో ముడిపడిఉన్నాయని పేర్కొన్నారు. ఎన్టీఏ సైతం విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తుందని చెప్పుకొచ్చారు.

# మల్లన్న దర్శనం.. భక్తుల పరవశం



చేర్యాల, : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవ క్షేత్రం మారుమ్రోగింది. కొమురవెల్లి క్షేత్రానికి 10వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీశర్మ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయా రు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మల్లన్న ఆలయ ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# జులై 6 నుంచి ఇంద్రకీలాద్రిపై ఆషాఢ మాస సారె మహోత్సవాలు : ఈవో



అమరావతి : విజయవాడలోని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జులై 6 నుంచి సారె మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రామారావు తెలిపారు. ఆదివారం ఆలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలరోజులపాటు జరుగనున్న ఆషాడమాస సారె ఉత్సవాల్లో భక్తులు సారె సమర్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు . జులై 19 నుంచి ఇంద్రకీలాద్రిపై మూడు రోజుల పాటు శాకాంబరి దేవి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈసారి తొలిసారిగా వారాహి ఉత్సవాలను నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. జులై 6 నుంచి 15 వరకు వారాహి ఉత్సవాలు, జులై 14న తెలంగాణ మహంకాళీ ఉత్సవ కమిటీ బోనాల సమర్పణ చేస్తామన్నారు. మహానివేదన సమయంలో ప్రోటోకాల్ దర్శనాలను ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిలిపివేస్తామని ప్రకటించారు.


# రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం : అఖిలేష్ యాదవ్




రిజర్వేషన్ల మూల సూత్రాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఎస్పీ చీఫ్, ఆ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీ కుటుంబాల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ, యూపీలోని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో ఈ కుటుంబాల నుంచి ప్రాతినిధ్యం కరవైందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీల్లో బీసీలు, దళితులు, మైనారిటీలకు ప్రాతినిధ్యం లేదని, ఈ వర్సిటీల్లో కుటుంబాలకు చెందిన వారికి 15 శాతం కంటే తక్కువగా ఉద్యోగాలు కేటాయించారని దుయ్యబట్టారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు సానుకూలంగా లేదని స్పష్టం చేశారు. ఇక టీ20 ప్రపంచ కప్‌ను భారత్ హస్తగతం చేసుకోవడంపై వ్యాఖ్యానిస్తూ భారత్ విజయాన్ని దేశమంతా ఉత్సాహంగా ఆస్వాదించిందని పేర్కొన్నారు.

# గవర్నర్, మమతా బెనర్జీ మధ్య వాగ్వాదం అవమానకరం

**- అధిర్ రంజన్ చౌదరి**




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, గవర్నర్ సీవీ ఆనంద బోస్ మధ్య వాగ్వాదం అవమానకరమని బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి అన్నారు. రాష్ట్ర ప్రతిష్టను ఇది దిగజార్చిందని ఆయన విమర్శించారు. గవర్నర్ సీవీ ఆనంద బోస్ సీఎం మమతా బెనర్జీపై కలకత్తా హైకోర్టులో పరువునష్టం దావా వేయడం గురించి అధిర్ రంజన్ చౌదరి మీడియాతో మాట్లాడారు. గవర్నర్‌పై సీఎం మమతా చేసిన ఆరోపణలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని అన్నారు. దీనిపై విచారణ జరుగాలని డిమాండ్ చేశారు. 'వాదనలకు బలం చేకూర్చే సాక్ష్యాధారాలను సీఎం అందించాలి. సరైన విచారణ జరగాలి' అని అన్నారు.కాగా, గవర్నర్, సీఎం మమత మధ్య ఆరోపణల వల్ల రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతున్నదని అధిర్ రంజన్ చౌదరి విమర్శించారు. ఇరుపక్షాలు ఆరోపణలు చేసుకునే బదులు వారి వాదనలపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు పశ్చిమ బెంగాల్ ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. ఇది అవమానకరమైన ఎపిసోడ్ తప్ప మరొకటి కాదు' అని వ్యాఖ్యానించారు.

# ఓఆర్ఓర్ టోల్‌గేట్ వద్ద భారీగా గంజాయి పట్టివేత



కుత్బుల్లాపూర్, : గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న ఓ ముఠా సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులకు పట్టుబడింది. దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం పేట్ బషీరాబాద్‌లో పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఎస్ఓటీ సైబరాబాద్ డీసీపీ డి.శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ఒడిషా నుంచి దిగుమతి చేసుకున్న ఎండు గంజాయిని రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 28న శామీర్‌పేట్‌లోని ఓఆర్ఓర్ టోల్‌గేట్ వద్ద ఎస్ఓటీ, శామీర్‌పేట్ పోలీసులు తనిఖీలు చేపట్టారన్నారు. బొలేరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 33 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. నిందితులు ఏపీలోని ఏలూరుకు చెందిన గేదెల సతీష్ (34), గన్నవరంకు చెందిన కోరాడ సాయికుమార్(26), బండారు శివ కుమా ర్ (27) పట్టుబడ్డారన్నారు. వీరితో పాటు ఓడిశా ప్రాంతానికి చెందిన శివ అనే నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామన్నారు. నిందితుల వద్ద లభించిన గంజాయితో పాటు రూ.50 వేల నగదు, నాలుగు ఫోన్లు సీజ్ చేసి నిందితులను రిమాండ్‌కు తరలించిన్నట్లు వారు. తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను డీసీపీ అభినందించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో ఓటమికి.. ఆప్ కారణమన్న కాంగ్రెస్



న్యూఢిల్లీ: ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)పై కాంగ్రెస్ నిందలు వేసింది. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో కూటమి ఓటమికి ఆప్ కారణమని ఆరోపించింది. ఆప్ మద్యం పాలసీ స్కామ్ వల్లనే ఢిల్లీలో ఓడామని కాంగ్రెస్ నేత అభిషేక్ దత్ అన్నారు. ఎక్సైజ్ కుంభకోణాన్ని కాంగ్రెస్ బహిర్గతం చేసినప్పుడు సరైన దర్యాప్తు జరుపాలని ఆప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి 18 నెలలు గడిచినా ఈడీ, సీబీఐ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అయితే లోక్‌సభ ఎన్నికలకు నెల ముందు సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆయన అన్నారు.కాగా, లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో కలిసి పోటీ చేయకపోతే కాంగ్రెస్ సీట్లు పెరిగేవని అభిషేక్ దత్ అభిప్రాయపడ్డారు. ఆప్ ఎక్సైజ్ స్కాం కారణంగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నష్టపోయిందని ఆరోపించారు. 'కుంభకోణంలో ప్రమేయం ఉన్నందున సత్యేందర్ కుమార్ జైన్ జైలులో ఉన్నారు. మనీష్ సిసోడియా కూడా జైలులో ఉన్నారు. వారందరి వల్ల కాంగ్రెస్ నష్టపోయింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఢిల్లీలో తాగు నీటి ఎద్దడిపై నిరసన చేసిన ఆప్ మంత్రి అతిషి పైనా అభిషేక్ దత్ మండిపడ్డారు. ధర్నా పేరుతో ఆమె డ్రామా చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల ఆప్ నష్టపోతుందని అన్నారు. 'ప్రజలకు పూర్తి సౌకర్యాలు కల్పించడమే మంత్రి పని. ఢిల్లీలో నీళ్లు లేవు. వారు ధర్నా చేస్తున్నారు' అని విమర్శించారు.

# ఎన్‌టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్.. ఉత్తమ నటుడిగా ఆనంద్ దేవరకొండ



బేబీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ నటుడు ఆనంద్ దేవరకొండకు ఎన్‌టీఆర్ ఫిల్మ్ అవార్డ్ వరించింది. హైదరాబాద్‌లోని హొటల్ దసపల్లాలో శనివారం ఎన్‌టీఆర్ ఫిల్మ్ అవార్డుల వేడుక అట్టహాసంగా జరిగాయి. కళావేదిక, రాఘవి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో టాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో బేబీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ నటుడు ఆనంద్ దేవరకొండ ఉత్తమ నటుడిగా అవార్డును అందుకోగా.. ఉత్తమ దర్శకుడిగా బేబీ దర్శకుడు సాయి రాజేశ్‌కు ఈ అవార్డు దక్కింది. గతేడాది భగవంత్ కేసరి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నిర్మాత సాహూ గారపాటికి బెస్ట్ ప్రొడ్యూసర్‌గా అవార్డు వరించింది. ఇక వీరితో పాటు సీనియర్ నటుడు మురళీమోహన్‌కు ఎన్‌టీఆర్ లైఫ్‌టైం అచివ్‌మెంట్ అవార్డ్‌తో సత్కరించారు.

# అవి తెలియక చేసిన తప్పులు.. తెలుసుకున్న తర్వాత.. : సమంత



ఓ వైపు సినిమాలు చేస్తూ, మరో వైపు ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించిన టిప్స్ ఇస్తున్నది అగ్ర కథానాయిక సమంత. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అల్కేష్ షరోత్రితో కలిసి 'టేక్ 20' పేరుతో ఇన్‌స్టా వేదికగా ఆరోగ్య సూత్రాలను వల్లెవేస్తున్నది ఈ అందాలభామ. ఇందులో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని కూడా ప్రమోట్ చేస్తున్నది. ఇదిలావుంటే.. సమంత టిప్స్‌పై ఓ నెటిజన్ క్వశ్చన్ చేశాడు. 'ఇప్పుడీ సూక్తులు చెబుతున్నారు బాగానే వుంది. గతంలో మీరు అనారోగ్యమైన బ్రాండ్లను ప్రమోట్ చేశారు. దానికేం సమాధానం చెబుతారు?' అని అడిగాడు. దాంతో కంగు తినడం సామ్ వంతైంది. వెంటనే తను రియాక్టవుతూ 'గతంలో తప్పులు చేసిన మాట నిజమే. అవి తెలియక చేసిన తప్పులు. తెలుసుకున్న తర్వాత అలాంటి వాటిని ప్రమోట్ చేయడం పూర్తిగా ఆపేశాను. ప్రస్తుతం ఏవైతే ఆచరిస్తున్నానో.. వాటిని మాత్రమే చెబుతున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం తన సొంత నిర్మాణ సంస్థలో 'మా బంగారం' అనే సినిమాను రూపొందిస్తున్నది సమంత.

# అల్లరి నరేష్ బర్త్ డే స్పెషల్.. 'బచ్చల మల్లి' గ్లింప్స్ రిలీజ్




టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చల మల్లి'. ఈ సినిమాకు సుబ్బు మంగాదేవి దర్శకత్వం వహిస్తుండగా.. హాస్యా మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్ కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ఆకట్టుకుంది. ఇదిలావుంటే నేడు అల్లరి నరేష్ బర్త్ డే. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్ విడుదల చేశారు మేకర్స్. దుఃఖములు కలిగినప్పుడు దిగులు చెందనివాడు.. సుఖములు కలిగినప్పుడు స్పృహ లేని వాడు.. రాగము, క్రోధము, భయము పోయినవాడు.. అని మహాభారతంలో శ్రీకృష్ణుడి డైలాగ్‌తో ఈ టీజర్ మొదలవుతుంది. ఇక స్టోరీ ఎం రివీల్ చేయకుండా.. టీజర్ కట్ చేశారు మేకర్స్. చివరిగా ఎవడి కోసం తగ్గాలి ఎందుకు తగ్గాలి అంటూ నరేష్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఇక అల్లరి నరేశ్‌కి ఇది 62వ చిత్రం. ఈ సినిమా కథ 1990 నేపథ్యంలో ఉండబోతుండగా.. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.



# సినీ ఇండస్ట్రీలో టాలెంట్ ఒక్కటే సరిపోదు.. అది లేకపోతే ఏ పనీ జరగదు: రిమీ సేన్

సినీ ఇండస్ట్రీలో హిట్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవడం కష్టం. వచ్చిన పేరును నిలబెట్టుకోవడం మరింత కష్టం. బాలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న భామ రిమీ సేన్. 'ధూమ్' సినిమాలో అభిషేక్ బచ్చన్ సరసన నటించి హిట్ కొట్టిన ఈ భామ తెలుగులో మెగాస్టార్ చిరంజీవి 'అందరివాడు'లోనూ మెరిసింది. 2003లో 'హంగామా' సినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన రిమీ సేన్ గరం మసాలా, ఫిర్ హేరా ఫేరీ, గోల్‌మాల్, బాగ్‌బాన్ సినిమాలతో స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. అయితే, ప్రాధాన్యం లేని పాత్రలు రావడం వల్లే అప్పట్లో కొన్ని సినిమాలు చేయలేదని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది రిమీ. 'కొన్ని కథల్లో నా పాత్రకు పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. హంగామా, జానీ గద్దర్ లాంటి చిత్రాల్లో మంచి పాత్రలు చేశా. ఆ తర్వాత అలాంటి పాత్రలే వస్తే బాగుంటుందని కోరుకున్నా. కానీ వర్కవుట్ కాలేదు. అందుకే నా కెరీర్ అనుకున్నంత సక్సెస్ కాలేద'ని రిమీ వ్యాఖ్యానించింది. 'ఈ ఇండస్ట్రీలో టాలెంట్‌కు అంతగా ప్రాధాన్యం లేదు. ముందుగా వ్యక్తులను ఎలా మేనేజ్ చేయాలో తెలియాలి. లేకపోతే ఏ పనీ జరగదు. చాన్సులు అడుక్కోవడం, పీఆర్ చేయడం నాకు రాదు. స్నేహితులే నన్ను మోసం చేశారు' అని వాపోయింది రిమీ సేన్.

# సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన కాజల్ 'సత్యభామ'..





ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ క్రైమ్ థ్రిల్లర్ 'సత్యభామ' . నవీన్ చంద్ర కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంకు సుమన్ చిక్కాల దర్శకత్వం వహించాడు. జూన్ 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ చిత్రంలో కాజల్ పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా నటించగా.. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ టిక్క సమర్పకులుగా వ్యవహరించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కె.సత్యభామ షీ టీమ్‌లో ఏసీపీ ఆఫీసర్‌గా పనిచేస్తుంటుంది. చూడటానికి నార్మల్‌గా కనిపించినా.. అమ్మాయిలను ఏడిపించే వాళ్ళను, అమ్మాయిలకు సమస్యలు సృష్టించే వాళ్లను బెండు తీస్తు ఉంటుంది. అయితే ఈ క్రమంలోనే తన దగ్గరకు ఓ రోజు హసీనా(నేహా పఠాన్) అనే అమ్మాయి వచ్చి తన భర్త (అనిరుధ్ పవిత్రన్)తో తనకు డివోర్స్ అయినా రోజూ ఇబ్బంది పెడుతున్నాడని, ఫిజికల్ గా కూడా టార్చర్ చేస్తున్నట్లు కంప్లయింట్ ఇస్తుంది. అయితే కంప్లయింట్ ఇచ్చిన విషయం తెలుసుకున్న ఎదు హసీనా ఇంటికి వచ్చి ఆమె మీద దాడి చేసి చంపేస్తాడు. ఈ క్రమంలోనే అక్కడకు వచ్చిన సత్యభామ కోపంతో ఎదుని కాల్చబోయి తన గన్ లో బులెట్స్ వేస్ట్ చేస్తుంది. దీంతో ఆమె నుంచి గన్ సరెండ్ చేయించి షీ టీమ్స్ నుంచి వేరే బ్రాంచ్ కి ట్రాన్స్ ఫర్ చేస్తారు పై అధికారులు. అయితే హసీనాను చంపిన ఎదుని పట్టుకునే క్రమంలో సత్యభామకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? సత్యభామ ఈ కేసుని ఎందుకు వ్యక్తిగతంగా తీసుకుంది అనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# టీడీపీ, జనసేన, వైసీపీ

# మళ్లీ దూసుకొస్తాయా.?

## - తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులు ఖాయమేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత రాజకీయం క్రమంగా మారుతూ వచ్చింది. ఇప్పుడు ఉన్న రాజకీయం పూర్తిగా భిన్నమైనది. తెలంగాణలో అధికారానికి పోటీ పడే పార్టీలకు ఏపీలో ఉనికి లేదు. ఏపీలో అధికారానికి పోటీ పడే పార్టీలకు తెలంగాణలో ఉనికి లేదు. అందుకే రాజకీయం కంప్లీట్ గా మారిపోయింది. ఎవరి రాజకీయాలు వారు చేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. జనసేన, వైసీపీ కూడా పోటీ చేయలేదు. కానీ క్రమంగా రాజకీయం మారుతోంది. తెలంగాణలో తాము బలంగా ముందడుగు వేస్తామని ఏపీలో అధికారం చేజిక్కించుకున్న పార్టీలు అంటున్నాయి. దీంతో తెలంగాణలో ముందు ముందు రాజకీయాలు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### తెలంగాణలో బీజేపీతో కలిసి పని చేస్తామన్న పవన్ కల్యాణ్

డిప్యుటి సీఎం హెూదాలో మొదటిసారి తెలంగాణలో కొండగట్టు ఆంజనేయుడ్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతు తెలంగాణాలో కూడా బీజేపీతో కలిసి జనసేన పనిచేస్తుందని ప్రకటించారు. బీజేపీ, జనసేన పార్టీలు టీడీపీతో పొత్తుపెట్టుకుని మొన్నటి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన విషయం తెలిసిందే. తెలంగాణాలో టీడీపీతో కలిసి పనిచేసే విషయాన్ని పవన్ ప్రస్తావించలేదుకాని బీజేపీతో కలిసి పనిచేస్తామని ప్రత్యేకంగా చెప్పటం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. లంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది నియోజకవర్గాల్లో పోటీచేసిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా బీజేపీతో పొత్తులోనే జనసేన ఎనిమిది సీట్లలో పోటీచేసింది. అయితే ఒక్కటంటే ఒక్కసీటులో కూడా జనసేన అభ్యర్ధులకు డిపాజిట్ కూడా దక్కలేదు. అందుకనే పార్లమెంటు ఎన్నికల్లో కనీసం పోటీ చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. అయితే ఇప్పుడు మళ్లీ బీజేపీతో కలిసి పని చేస్తామని ప్రకటించారు. బీజేపీ కలుపుకోవడానికి సిద్ధంగా ఉందా లేదా అన్న సంగతి తర్వాత కానీ పవన్ మాత్రం బీజేపీతో ఉన్నామని ముందుడుగు వేస్తామన్న సంకేతాలు పంపారు. పవన్ తొందరలోనే తెలంగాణా పార్టీ నేతలతో సమావేశం అవబోతున్నారు. తొందరలోనే తెలంగాణా నేతలతో పవన్ సమీక్షలు జరపాలని డిసైడ్ అయినట్లు పార్టీ ఇన్చార్జి శంకర్ గౌడ్ ప్రకటించారు. జనసేనను తెలంగాణాలో కూడా బలోపేతం చేయటానికి అవసరమైన అన్నీ చర్యలను తీసుకోవాలని పవన్ ఇప్పటికి గట్టిగా నిర్ణయించినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి.

### తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాలని చంద్రబాబు ప్రయత్నం



ఏపీలో ఎన్నికల ఫలితాలు రాక ముందే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణ నేతలతో సమావేశం పెట్టారు. స్థానిక ఎన్నికల్లో పోటీకి రెడీ కావాలని సూచించారు. తెలంగాణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన కూడా చేయని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇపుడు రెట్టించిన ఉత్సాహంతో టీ టీడీపీని గాడిన పెట్టాలని చూస్తున్నారు. ఏపీలో అఖండవిజయం సాధించటంతో పాటు 16 పార్లమెంటు సీట్లలో టీడీపీ గెలవటంతో చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో ఉన్నారు. జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతున్నారు. దేశ ప్రభుత్వంలో ఆయనది ఇప్పుడు కీలక పాత్ర. అందుకే దశాబ్దకాలంగా తెలంగాణాలో దాదాపు భూస్థాపితమైపోయిన పార్టీకి మళ్ళీ జవసత్వాలు కల్పించాలని అనుకుంటున్నారు. ఇంతకాలం కేసీయార్ దెబ్బకు చంద్రబాబు తెలంగాణా గురించి ఆలోచించటం మానేశారు. ఎప్పుడైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవటం, కాంగ్రెస్ అధికారంలోకి రావటం, అందులోను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవటంతో చంద్రబాబుకు కాస్త ధైర్యమొచ్చిందని అనుకోవచ్చు. అందుకనే హైదరాబాద్ లో రెగ్యులర్ గా తెలంగాణా నేతలతో భేటీ అవుతున్నారు. యువనేతకు బాధ్యతలు ఇచ్చి పాత టీడీపీ నేతల్ని చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ దిశగా కొన్ని ముందడుగులు పడటం ఖాయంగా కనిపిస్తోంది.

### జగన్ మళ్లీ తెలంగాణకు వస్తారా.?

తెలంగాణలో అసలు పూర్తిగా జెండా ఎత్తేసిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఏపీకే పరిమితమని గతంలో చాలా సార్లు ప్రకటించారు. షర్మిల తెలంగాణలో ప్రత్యేక పార్టీ పెట్టిన తర్వాత అసలు ఆలోచించడం మానేశారు. కానీ వైసీపీ సానుభూతిపరుల సపోర్టు మాత్రం బీఆర్ఎస్ కు లభిస్తూ వస్తోంది. ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ ఖాళీగానే ఉన్నారు. ఏపీలో ఆయన పార్టీ ఓడిపోవడంతో సమస్యలు ప్రారంభమయ్యాయి. అయితే పార్టీని విస్తరించుకునే ఆలోచన ఆయన చేయవచ్చని బీఆర్ఎస్ తో ఉన్న సాన్నిహిత్యం కూడా ఉపయోగపడుతుందని అంటున్నారు. ఈ పార్టీలన్నీ వస్తే మళ్లీ తెలంగాణ మీద ఆంధ్రా పార్టీల దాడి పేరుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేసే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు.

### పూర్తిగా మారిన రాజకీయం - ఇతర పార్టీల ప్రభావం తక్కువే

తెలంగాణలో పూర్తిగా రాజకీయం మారిపోయింది. తెలుగుదేశం పార్టీ అయినా మరో పార్టీ అయినా సానుభూతిపరులు సమస్యలు వచ్చినప్పుడు మద్దతుగా ఉంటారేమో కానీ ఓట్ల పరంగా కలిసి వచ్చే అవకాశం ఉండదని రాజకీయవర్గాల అంచనా.

తెలంగాణ రాజకీయం పూర్తిగా ఆ రాష్ట్రంతో ముడిపడిపోయింది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ కనిపిస్తోంది. చివరికి ప్రవీణ్ కుమార్ బీఎస్పీ తరపున పోటీ చేసినా పట్టించుకోలేదు. ముందు ముందు కూడా ఇతర పార్టీలు పోటీ చేసినా ప్రయోజనం ఉండదని ఆయా పార్టీలు నిలదొక్కుకోవడం అంత తేలిక కాదన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో ఉంది.

## రాహుల్ గాంధీని అశోక్ నగర్ పిలిపించి ఇప్పించిన హామీ ఏమైంది?: హరీశ్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** నిరుద్యోగుల అంశంపై సీఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు. గ్రూప్స్ నిరుద్యోగుల డిమాండ్ల సాధన నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో ఆమరణ దీక్ష కొనసాగిస్తున్న విద్యార్థి నేత మోతీలాల్ నాయక్ ను పరామర్శించిన సందర్భంగా హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. నాడు రాహుల్ గాంధీని అశోక్ నగర్ పిలిపించి మరీ ఇప్పించిన హామీ ఏమైందని రేవంత్ ను ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఇప్పుడా మాట ఏమైందని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఊసే లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను పిలుస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. "జీవో నెం.46 రద్దు చేస్తామన్న హామీ నిలబెట్టుకోలేదు. మెగా డీఎస్సీ వేయలేదు. ప్రైమరీ స్కూళ్లలో టీచర్ పోస్టుల భర్తీ వెంటనే చేపట్టాలి. రూ.4 వేల నిరుద్యోగ భృతి అందించాలి" అని డిమాండ్ చేశారు. మోతీలాల్ నాయక్ గత వారం రోజులుగా ఆమరణ దీక్ష చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. నిరుద్యోగులపై కాంగ్రెస్ ది కపటప్రేమ అని ధ్వజమెత్తారు.

## హైదరాబాద్ నగరంలో పలు చోట్ల భారీ వర్షం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ కూడా నగరంలోని పలు ప్రాంతాలు భారీ వర్షంతో తడిసి ముద్దయ్యాయి. జూబ్లీహిల్స్, కూకట్ పల్లి, బేగంపేట, కేపీహెచ్ బీ కాలనీ, దిల్ సుఖ్ నగర్, ప్రగతి నగర్, హైదర్ నగర్, బోయిన్ పల్లి, నిజాంపేట్, మైత్రీవనం, యూసఫ్ గూడ, పంజాగుట్ట, బోరబండ, ఉప్పల్, ఎల్బీనగర్, రామంతపూర్, హయత్ నగర్, తిరుమలగిరి, ఎల్బీనగర్, బొల్లారం, అమీర్ పేట, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగింది.

## తెలంగాణ యువతకు ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

### - రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్న



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీపైన రాహుల్ గాంధీ వైఖరిని రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ముందు స్వయంగా తెలంగాణలోని యువతను కలిశారు. నిరుద్యోగులను కలిసి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ మేరకు అన్ని ప్రధాన పత్రికల్లో, మీడియాలో పెద్ద ఎత్తున జాబ్ క్యాలెండర్ ప్రకటనలను సైతం విడుదల చేశారని గుర్తుచేశారు.

### జాబ్ క్యాలెండర్ ఏమైంది ?

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ప్రకటనల్లో, ఎన్నికల మేనిఫెస్టోలో తేదీలతో సహా ప్రకటించిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 7 నెలల సమయం గడిచిపోయిందన్నారు. కానీ ఒక్క కొత్త ప్రభుత్వ ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ జారీ కాలేదన్నారు కేటీఆర్. అన్నిటికన్నా ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 10 నోటిఫికేషన్ తేదీల గడువు ముగిసిపోయినా నేతల్లో ఏ చలనం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే 7 నెలల కాలం గడిచిపోయినా నోటిఫికేషన్ ఊసే లేదని, మరి మిగిలిన ఈ 5 నెలల కాలంలో హామీ ఇచ్చిన రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఏ విధంగా జారీ చేస్తారని రాహుల్ గాంధీని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన ప్రజాప్రతినిధులు కానీ, తెలంగాణ ప్రభుత్వం కానీ ఈ ఉద్యోగాల భర్తీ విషయంలో బాధ్యత తీసుకోవడం లేదని.. రాహుల్ గాంధీని ఈ విషయంలో ప్రశ్నిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. నిరుద్యోగులకు న్యాయం చేయాల్సిన ఉద్యోగాల అంశంపైన రాహుల్ గాంధీ స్పందించాలని కేటీఆర్ ఆదివారం నాడు డిమాండ్ చేశారు.

## రాజకీయ నేతలకు స్పోర్ట్స్ అసోసియేషన్ బాధ్యతలు అప్పగించొద్దు

### - డిప్యూటీ సీఎం పవన్‌ను కోరిన ప్లేయర్స్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు కలిశారు. ఏపీ, తెలంగాణ, పంజాబ్, ఢిల్లీకి చెందిన క్రీడాకారులు ఆదివారం ఆయనను కలిశారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కు వివరించారు. క్రీడలతో సంబంధం లేని వారికి క్రీడా సంఘాలు అప్పగించవద్దంటూ వినతి పత్రాన్ని అందించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని రంగాలూ అధోగతి పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడారంగం సైతం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీని అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా చేస్తామన్నారు. అదే దిశగా ధృడ సంకల్పంతో వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీని అమితంగా ఇష్టపడే మేధావులు, ప్రముఖులు, వాణిజ్యవేత్తలు, క్రీడాకారులు పవన్ కళ్యాణ్ తో వరుస భేటీలు అవుతున్నారు. ఇలా కలిసిన వారిలో ప్రముఖ క్రికెటర్ హనుమ విహారి కూడా ఉన్నారు. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి దోహదపడే అనేక విషయాలను వారు ప్రస్తావించారు.

### క్రీడాకారుల సమస్యలు తెలుసుకున్న పవన్

కొన్ని క్రీడా సంఘాలు రాజకీయ ఉపాధి ఆవాస కేంద్రాలుగా మారిపోయాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వద్ద క్రీడాకారులు వాపోయారు. క్రీడాకారులకు ఇచ్చే సర్టిఫికెట్లు ప్రస్తుతం అంగడి సరుకుగా మారిపోయినట్లు తెలిపారు. ఎటువంటి క్రీడానుభవం లేనివారు క్రీడాకారుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో సీట్లు పొందుతున్నారని పవన్ దృష్టికి తీసుకుని వచ్చారు. క్రీడా సంఘాల్లో రాజకీయ నేతల ప్రమేయం వల్ల క్రీడాకారుల ఎంపికలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన చెందారు. తమ బంధువులు, సన్నిహితుల పిల్లలను కొందరు రాజకీయ నేతలు అధికార దర్పంతో ఎంపిక చేయిస్తున్నారని వివరించారు. క్రీడా సంఘాలు బాగుపడితేనే అత్యుత్తమ క్రీడాకారులు తయారవుతారని దానికి సరైన మార్గదర్శనం చేసేవారు అవసరమని క్రీడాకారులు పవన్ కళ్యాణ్ కు విన్నవించారు. క్రీడలతో సంబంధంలేని వారి చేతికి క్రీడా సంఘాలను అప్పగించవద్దని వారు ఆవేదన చెందారు. క్రికెట్ లో అనుభవం ఉన్నవారికే క్రికెట్ సంఘం భాధ్యతలు అప్పగించాలని, అలాగే కబడ్డీ ఆటపై పట్టు ఉన్నవారికే కబడ్డీ సంఘాన్ని అప్పగించాలని, ఇదే పద్దతి అన్ని సంఘాలలో అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని సూచించారు. క్రీడా సంఘాలలో జరుగుతున్న కొన్ని విషయాలను క్రీడాకారులు వివరించగా పవన్ కళ్యాణ్ ఆవేదన చెందారు.

### రాజకీయ నేతల గుప్పిట్లో క్రీడా సంఘాలు

రాజకీయ నేతల గుప్పెట్లో క్రీడా సంఘాలు బందీలయ్యాయని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని అన్ని రంగాలూ అధోగతి పాలయ్యాయని ఆయన విమర్శించారు. ఏపీలో క్రీడారంగం కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలో దారి తప్పిన వ్యవస్థలను దారిలో పెట్టడానికి సీఎం చంద్రబాబు, తను తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారుల సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానన్నారు. ఏపీ ప్రభుత్వం క్రీడా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. క్రీడలకు పూర్వ వైభవాన్ని తప్పకుండా తీసుకు వస్తామని పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు.

### విశ్వ విజేతలకు అభినందనలు

రెండవ సారి టీ20 ప్రపంచకప్ గెలుచుకుని విశ్వ విజేతగా నిలిచిన భారత జట్టుకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నిలబెడుతూ రోహిత్ సేన సాధించిన విజయం చరిత్రలో నిలచిపోతుందన్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తుది పోరులో జట్టు మొత్తం సమష్టిగా రాణించిన తీరు అద్భుతమని కొనియాడారు. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో ఒత్తిడిని జయించి సగర్వంగా ప్రపంచకప్ సాధించి పెట్టిన భారత క్రికెటర్లకు పేరు పేరునా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. టీమిండియా విజయం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ క్రికెట్ లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588